## శోభాయమానంగా గోదావరి నదీ హారతి



8వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 10, డిసెంబర్ 2023 | 16 పేజీలు

## నేడు ఉమ్మడి జిల్లాలో.. ముగ్గురు మంత్రుల

# పర్యటన



**అమాత్య హోదాలో తొలిసారి జిల్లాకు మంత్రులు పొంగులేటి, భట్టి, తుమ్మల రాక**

భద్రాచలం/ఖమ్మం, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రుల హోదాలో తొలిసారి ఖమ్మం జిల్లాలో పర్యటనకు వస్తున్నారు. జిల్లా సరిహద్దు కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ ముగ్గురితో పాటు ఉభయ జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా వెంట ఉండనున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లో వీరి పర్యటన కొనసాగుతుంది.


2 లో..

### భద్రాద్రి రామయ్యను దర్శించుకోనున్న భట్టి, తుమ్మల, పొంగులేటి

రాష్ట్ర మంత్రులుగా ఎంపికై క్యాబినెట్ హోదాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరావు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని

## కేటీపీఎస్ ఆరో దశలో టర్బైన్ జనరేటర్‌లో అగ్ని ప్రమాదం

**- మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది**
**- తప్పిన పెను ప్రమాదం**



వివరాలు 2 లో..

కొత్తగూడెం, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:

పాల్వంచలోని కేటీపీఎస్ ఆరోదశ 11వ యూనిట్‌లో ఓవరాల్ పనులు పూర్తి చేసుకొని లైటప్ చేసే క్రమంలో టర్బైన్ జనరేటర్‌లో

## ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ నేత దారుణహత్య

**-ఇన్‌ఫార్మర్ నెపంతోనే ఈ ఘటన**

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాకు చెందిన బిజేపీ నేత కోమల్‌మాంజీని శనివారం ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులు గొంతుకోసి హత్య ఘటనకు పాల్పడ్డారు. చోటె డొంగర్ గ్రామంలో ఆయన ఓ దేవాలయం



2వ పేజీలో...



2 లో..

## వర్జీనియా నష్టం..

# రూ.300 కోట్లు

**తుఫాన్‌కి సర్వం నాశనమైంది**

**తిరిగి నాటాలన్నా నారులేదు**

**దిక్కుతోచక అల్లాడుతున్న పొగాకు రైతు**

**త్వరలో ఎంఎల్ఏ జారె పర్యటన**

**విజయోత్సవాలను రద్దుచేసుకున్న కాంగ్రెస్**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

తుఫాన్‌కి వర్జీనియా రైతు వెన్ను విరిగింది. మిగిలిన వాణిజ్య పంటలతో పాటే ఇదీ తుడిచిపెట్టుకుపోయింది. మరో మూడు నాల్గు నెలల్లో క్యూరింగ్‌కి చేతికందాల్సి ఉండగా.,ఈ గత్తరొచ్చిపడి కోలుకోలేని దెబ్బ తగిలింది. గరిష్ఠంగా 3000 హెక్టార్లలో 50శాతానికి పైగా నష్టం సంభవించగా, మిగిలిన చాలా భాగం పాక్షికంగా దెబ్బతిన్నట్లు ఆరంగంలోని నిపుణులు కొందరు వివరించారు. ఎన్ఎల్ఎస్ (నార్దరన్ లైట్ సాయిల్స్-ఉత్తరాంధ్ర తేలిక నేలలు) డివిజన్‌లో ఉండే భద్రాద్రికొత్తగూడెం, తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాలకు

## వర్జీనియా నష్టం రూ.300 కోట్లు

(మొదటి పేజీ తరువాయి..)

చెందిన ఐదు వేలం కేంద్రాల పరిధిలో తాజా ఉప్పెన పెను విషాదాన్ని నింపింది. దేవరపల్లి,కొయ్యలగూడెం,జంగారెడ్డిగూడెం ల్లోని ఆక్షన్ సెంటర్ల కిందున్న విస్తీర్ణాన్ని గమనిస్తే మొత్తం 20వేల హెక్టార్లకు పైగా వర్జీనియా పొగాకుని పండిస్తున్నారు. నాట్లు వేసి దాదాపు నెల రోజులు కావస్తున్నది. రెండు మూడు ఆకులు ఇప్పటికే వచ్చాయి. ఇంతలోనే భారీ వర్షాల వెల్లువ ముంచుకొచ్చి కష్టమంతా కళ్ళముందే అంతర్ధానమైపోయింది. ఎకరాకు లక్షనుంచి లక్షాపాతిక వేల రూపాయల దాకా రైతు పెట్టుబడి వరదలో కలిసినట్లు తెలుస్తున్నది. దీని విలువ ప్రస్తుతానికి రూ.300 కోట్ల పైమాటే అనేది ప్రాథమిక అంచనా.

**బాధితులకేదైనా భరోసా ఉంటుందా :**

ఈ పరిస్థితుల్లో కేంద్ర పొగాకు బోర్డుకి సంబంధించిన పలువురు అధికారులు దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించి నష్టం అంచనాలను తయారుచేసే పనిలో పడ్డారు. ఐతే మరి ఇప్పటికే సర్వం కోల్పోయిన రైతులకు ఏదైనా ఆర్థిక ఉపశమనం ఉంటుందా అంటే దానికి ప్రస్తుతానికి ఎక్కడా సమాధానం లేదు. కొందరు సీనియర్ రైతులవద్ద ఈ విషయాన్ని ప్రస్తావించినప్పుడు వారిచ్చిన సూచనలు కొన్ని ఉన్నాయి. అవేమంటే.,నేరుగా పొగాకు బోర్డు జోక్యం చేసుకుని 6శాతం వడ్డీకి కొత్త రుణాలను (పాతవి కాకుండా) ఇప్పించే ఏర్పాట్లు చేయాలని వారంటున్నారు. ఇన్‌పుట్స్ కూడా ఇదేపద్ధతిలో సాయం చేస్తే మంచిదని, కాకపోతే తనంతట తానుగా బోర్డు రిస్క్‌చేసే పరిస్థితి కనిపించడంలేదని వారు వాపోతున్నారు. ఇలాంటి విషమ పరిస్థితి ఇంతకుముందెప్పుడూ రాలేదు కాబట్టి, పొగాకు బోర్డుకి ఈతరహా సంకటం ఎదురవనందున, అసలు డిశెంబర్ మాసంలో ఇంత ఉప్పెన రావడం ఇదే తొలిసారి కాబట్టి విషయాన్ని కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ దాకా తీసుకువెళ్ళి.,బోర్డు భరోసామీద తక్కువ వడ్డీకి మళ్ళీ రుణ పరిమితిని పెంచి ఆదుకోవాలని వారు కోరుతున్నారు. ఇడి స్థాయి అధికారి దీనిపై తక్షణం స్పందించాలనేది కూడా వారి డిమాండ్‌గా ఉన్నది.

**రుణమిచ్చినా నారు దొరకదు :**

ఒకవేళ పొగాకు బోర్డు స్పందించి బాధితులకు రుణాలిచ్చినా.,కొట్టుకుపోయిన తోటల స్థానంలో మళ్ళీ ప్లాంటింగ్ చేయడానికి కూడా అవకాశం కనిపించడం లేదు. ఇదొక అవస్థ రైతులముందున్నది. ఉన్న నారంతా వాడేశారు. కొత్తగా నాట్లు వేయాలంటే అదే నిష్పత్తిలో పొగాకు నారు కావాలి. ఇప్పటికిప్పుడు మధిరలు పెట్టి నారు పెంచాలన్నా.,గరిష్ఠంగా అది 55రోజులు పెరగాలి. ఇంతలో ఎండలు ముదిరి సీజన్ దాటిపోతుంది. మరి ఈ ప్రతికూలతలను ఎలా అధిగమించాలో అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. పైగా ఎకరా సాగు చేయాలంటే కేవలం నారుకే రూ.12నుంచి15 వేలు వెచ్చించాల్సి ఉంటుంది. కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు కూడా దీనిపై తీవ్రంగా అధ్యయనం చేస్తున్నారని.,అన్నికోణాల్లో పరిశీలన జరపాలని పొగాకు బోర్డు మాజీ నాయకులు కొడవటి.వాసుదేవరావు వ్యాఖ్యానించారు.

**ఎంఎల్ఎ జారె పర్యటన:**

తుఫాన్‌కి దెబ్బతిన్న ప్రాంతాలల్లో ఎంఎల్ఎ జారె.ఆదినారాయణ త్వరలో పర్యటించనున్నారు. ప్రమాణస్వీకార కార్యక్రమం కారణంగా ఆలస్యమైందని, ప్రతీ ప్రాంతాన్నీ పరిశీలించి.,నష్టం అంచనాలను ప్రభుత్వానికి సమర్పిస్తామని, ఏరైతుకీ ఇబ్బంది లేకుండా చూసుకుంటామని, ఆయన ప్రభాతవార్తకు వెల్లడించారు. విజయోత్సవాలను కూడా ఈ విషమపరిస్థితుల కారణంగా రద్దుచేసుకున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

## కేటీపీఎస్ ఆరోదశలో టర్బైన్ జనరేటర్‌లో అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడ్డాయి. అసలు ఏం జరిగింది... ఇది ఎలా సంభవించిందో అర్థం కాక అధికారులు ఒక్కసారిగా అవాక్కయ్యారు... వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో మంటలను అదుపు చేశారు... ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... కేటీపీఎస్ ఆరో దశ 11వ యూనిట్‌లోని 500 మెగావాట్ల ఉత్పత్తిని నవంబర్ 16వ తేదీన ఆపివేసి యూనిట్‌లో ఓవరాల్ పనులు చేపట్టారు. యూనిట్‌లోని అన్ని విభాగాల్లో పనులన్నీ పూర్తి చేసి యూనిట్ సక్రమంగా నడుస్తుందని నిర్ధారణకు వచ్చిన తర్వాత ఉత్పత్తికి శ్రీకారం చుట్టారు. ప్రధానంగా బాయిలర్, టర్బైన్, జనరేటర్, ఈఎస్‌టీ విభాగాల్లో గతంలో తలెత్తిన సాంకేతిక సమస్యలను పరిగణలోకి తీసుకొని 22 రోజుల పాటు ఈ పనులన్నింటిని పూర్తి చేశారు. ఓవరాల్ పనుల సమయంలో జనరేటర్ చుట్టుపక్కల యూనిట్‌కు సంబంధించిన ఆయిల్ పడిపోయింది. దీంతో వేస్టు మెటీరియల్‌కు ప్రమాదశాత్తు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన అధికారులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి వాటిని ఆర్పివేశారు. యూనిట్‌లో పొరపాటున మంటలు అంటుకున్నాయని, ఎలాంటి ప్రమాదం లేదని, యూనిట్‌ను తిరిగి రన్నింగ్‌లోకి తెచ్చామని సీఈ మీడియాకు చెప్పారు.

# డా.తెల్లం వెంకట్రావు అనే నేను

**-అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన డా.తెల్లం వెంకట్రావు**

**-పట్టు వదలని వ్యక్తిగా భద్రాచలం వాసుల కితాబు**



భద్రాచలం, ప్రభాతవార్త :

నవంబర్ 30వ తేదీన జరిగిన తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన డా.తెల్లం వెంకట్రావు శనివారం హైద్రాబాద్‌లోని అసెంబ్లీలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. డా.తెల్లం వెంకట్రావు తన యొక్క ప్రమాణస్వీకారాన్ని ఆంగ్ల భాషలో వ్యాఖ్యానించారు. వెంకట్రావు ఎంపీ స్థానంలో, ఎమ్మెల్యే స్థానాల్లో గత ఎన్నికలలో పోటీ ఓటమి చవిచూసినా వెనక్కి తగ్గకుండా తన పుట్టిన గడ్డకు ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో పట్టు వదలని విక్రమార్కుడిలా మళ్ళీ ప్రయత్నించి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. దురదృష్టవశాత్తు ఆయన అభ్యర్థిగా పోటీ చేసిన పార్టీ ఓటమి పాలయ్యింది. అయినా అసెంబ్లీలో భద్రాచలంలోని సమస్యలు అసెంబ్లీలో లేవనెత్తి పరిష్కార మార్గం చూపించాలని ప్రతిపక్ష పాత్ర సమర్ధవంతంగా నిర్వర్తించాలని భద్రాచలం నియోజకవర్గ వాసులు ఆకాంక్షిస్తున్నారు. ఈ సందర్భంగా డా.తెల్లం వెంకట్రావుకు బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్, దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి (సత్యాలు), మండల కార్యదర్శి కణితి రాముడు, చర్ల మండల బీఆర్ఎసన పార్టీ కమిటీ అధ్యక్షుడు సోయం రాజారావు, మండల ఉపాధ్యక్షుడు పోలిక లంకరాజు, వెంకటాపురం బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు గంప రాంబాబు, వాజేడు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డిలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భద్రాచలం, ప్రభాతవార్త :

నూతనంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సీఈవో నాగలక్ష్మి అన్నారు. శనివారం భద్రాచలంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఉచిత బస్సు సౌకర్యం కార్యక్రమాన్ని ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో



ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, సీఐ నాగరాజురెడ్డి, డిపో మేనేజర్ రామారావు, ఆర్టీసీ అధికారులు అల్లం నాగేశ్వరరావు, ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో ముగ్గురు మంత్రుల పర్యటన

(మొదటి పేజీ తరువాయి..)

ఈ పర్యటనను విజయవంతం చేయాలని పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కోరారు.

**భద్రాద్రి రామయ్యను దర్శించుకోనున్న మంత్రులు**

ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఎన్నికలకు ముందు భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని మొక్కుకుని, నేడు మొక్కులు సమర్పించుకోవడానికి భద్రాచలం రానున్నారు. ఈ మేరకు భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలకడానికి ఏర్పాట్లకు కసరత్తులు చేస్తున్నారు. వీరితో పాటు భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పాల్గొననున్నారు.

## ఉత్తర ద్వార దర్శనానికి రండి !

**-పొంగులేటికి భద్రాద్రి దేవస్థాన ఈవో ఆహ్వానం**

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ నుండి జనవరి 2వ తేదీ వరకు జరిగే శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యాయనోత్సవాలలో భాగంగా ఈ నెల 23వ తేదీన జరిగే ఉత్తరద్వార దర్శనానికి రావాల్సిందిగా కావాల్సిందిగా పాలేరు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో.కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆహ్వానం పలికారు. శనివారం పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఖమ్మంలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి శ్రావణ్‌కుమార్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ నేత దారుణహత్య

(మొదటి పేజీ తరువాయి..)

నుండి తిరిగి వస్తుండగా సాధారణ వేషధారణలో వచ్చిన మావోయిస్టులు పట్టుకుని గొంతుకోసినట్లు తెలుస్తుంది. అతను అమడైమైన్స్ బ్రోకర్ అని ఆరోపించారు. ఈ సంఘటన చోటె డొంగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది.

## డిప్యూటీ సీఎం భట్టిని మర్యాదపూర్వకంగా కలిసిన కురిచేటి

భద్రాచలం, ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో మధిర అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీగా గెలుపొంది డిప్యూటీ సీఎంగా ఎంపికైన భట్టి విక్రమార్కను శనివారం భద్రాచలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కురిచేటి శ్రీనివాసరావు హైద్రాబాద్‌లోని భట్టి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కురిచేటి శ్రీనివాసరావు వెంట భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

### తెలంగాణా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో

# సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 9(ప్రభాతవార్త*

తెలంగాణా ఉద్యమకారుల ఫోరమ్ స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా ఇక్కడ నిర్వహించారు. ఉదయం స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఉద్యమకారులు మయూరి సెంటర్ వద్ద గల అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి సోనియాగాంధీ జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అందరికి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి.కె మాట్లా డుతూ తెలంగాణ తొలి మలిత ఉద్యమకారుల త్యాగాలను గుర్తించిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారన్నారు. సోనియాగాంధీ తెలంగాణాలో అప్పుడున్న పరిస్థితుల్లో ఒక వైపు ఉద్యమాలు, మరో వైపు నిరుద్యోగులు ఉద్యోగాల కోసం, రైతులు తమ నీరు తమకే కావాలని ధర్నాలు వివిధ వర్గాలు చేస్తున్న ఆందోళనలు, ఆత్మహత్యలు, అన్నివర్గాల సకల జన సమ్మెలో పాల్గొనడం వంటి సంఘటలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోరిక ఎంత బలంగా ఉందో గుర్తించిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయింపు, అందుకు అవసరమైన ఇంటి నిర్మాణానికి నగదు సాయం అందించడం, ఉద్యమకారులను గుర్తించి వారికి సరైన గుర్తింపు ఇస్తామన్న హామీ మేరకు ఉద్యమకారులు కాంగ్రెస్‌కి విస్తృతంగా ప్రచారం చేసిందన్నారు. దరిమిలా కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజార్టితో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు.





తెలంగాణ ఉద్యమకారులపై ఉన్న కేసులు ఎత్తివేసేందుకు సి.ఎం రేవంత్‌రెడ్డి కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల డాక్టర్ కె.వి.కె. హర్షం వ్యక్తం చేశారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు హామీల్లో రెండు హామీలను మహిళలకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌ల్లో ఉచిత ప్రయాణం సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా అమల్లోకి రావడం సంతోషంగా ఉందన్నారు. అలాగే మిగిలిన హామీలు కూడా త్వరగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రేవంత్ క్యాబినెట్‌లో జిల్లాకు మూడు మంత్రి పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పించారని అందుకు రేవంత్‌రెడ్డికి, మంత్రులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మల్లు భట్టి విక్రమార్క్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు ఆయన అభినందనలు తెలిపారు. త్వరలోనే జిల్లాకు చెందిన మంత్రులను ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలోన కలుస్తామన్నారు.

**డాక్టర్ కృష్ణారావుకు నామినేటేడ్ పదవి ఇవ్వాలి**

రాష్ట్రంలోనే మొదటిసారిగా కాంగ్రెస్‌పార్టీకి ఉద్యమకారుల తరపున మద్దతు ప్రకటించి రాష్ట్రంలోపలువురు ఉద్యమకారులకు ఆత్మస్థైర్యం కల్పించి విస్తృతంగా ప్రచారం చేసి కాంగ్రెస్ విజయానికి ముఖ్యకారుకులైన డాక్టర్ కృష్ణారావుకు రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవి ఇచ్చి సముచితస్థానం కల్పించాలని గౌరవించాలని పలువురు ఉద్యమకారులు నినాదాలు చేశారు. ఉద్యమకారులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను మరోసారి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా కన్వీనర్ బచ్చల పద్మాచారి, ఉద్యమకారులు డాక్టర్ గోపగాని శంకరరావు, అర్వపల్లి విద్యాసాగర్, పాలకుర్తి కృష్ణ, భూక్యా రాంబాబునాయక్, దొడ్డా శ్రీనివాసరెడ్డి, పెళ్లూరి విజయకుమార్, అమరణ శ్రీను, షేక్ మస్తాన్, భట్టు రాజేందర్‌నాయక్, బత్తిన మధుగౌడ్, శ్రీనివాస్‌నాయక్, సోమరాజ్, యాకా లక్ష్మి, నరసింహారావు, భూషణ్, ప్రణయ్, లక్ష్మణ్, బాలిన భాస్కరరెడ్డి, రెడ్డెబోయిన వరలక్ష్మి, సింగారం యాక లక్ష్మి,నీలిమా, కొప్పుల నాగమణి, రహమాన్, గద్దె వెంకట రామయ్య, వాగేటి బాబు, అడపా ప్రవీణ్‌కుమార్, వసీమ్, కామ ప్రభాకర్, నేలవెల్లి వెంకటేశ్వర్లు, కరుణాకర్ గౌడ్, తీగల రాము, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా బస్టాండ్‌లో మహిళలకు స్వీట్లు పంపిణీ

*వైరా,డిసెంబర్09,ప్రభాతవార్త:*

వైరా కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో వైరా బస్టాండ్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం శనివారం సోనియాగాంధి జన్మదిన సందర్భంగా కాంగ్రేస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల్లో ఒకటైన మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని నేడు ప్రారంభించడం పట్ల టిపిసిసి కార్యదర్శి కాంగ్రేస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ కట్ల రంగారావు ఆధ్వర్యంలో వైరాలో మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా బస్సుల్లో ప్రయాణించే మహిళలకు కూడా స్వీట్లు పంచిపెట్టడం జరిగింది. అనంతరం మాట ఇస్తే తప్పనిది కాంగ్రేస్ పార్టీ అని గ్యారంటీ పథకాలు 100 రోజులు అమలు చేస్తామని చెప్పి కేవలం




రెండు రోజే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం కాంగ్రేస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకం క్రింద నిరుపేదలకు రూ.10లక్షలు పెంచుతూ అన్ని ఆసుపత్రులకు ఆదేశాలు జారీ చేయడం మద్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మిగిలిన గ్యారంటీ పథకాలను కూడా రానున్న రోజుల్లో కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, నంద్రు నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, వెంపటి రంగారావు, డెంటల్ డాక్టర్ దారెల్లి హరిత, దారెల్లి మదన్మోహన్, వైరా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ గుడిమల్ల రత్తయ్య, ఐఎన్‌టిసి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ వీరబాబు, కంభంపాటి సత్యనారాయణ, కొరకొప్పు శ్రీను, దేవరపల్లి వేణు, ఇండ్ల నాగరాజు, ఇండ్ల కిరణ్, కట్ల శ్రీకాంత్, ఇండ్ల నాగేంద్రబాబు, నంద్రు గోపి, గొల్లమందల సుధాకర్, కోట ప్రభాకర్, ముచ్చారపు శ్రీను, అటుకూరి ప్రభుదాసు, కోట రాజేష్, బండ్ల కృష్ణ, జీవన్, అంబటిపూడి నాగరాజు, పిడియాల భాను పాల్గొన్నారు.

## నాగేశ్వరరావుకు నివాళులు అర్పించిన మదన్‌లాల్

*వైరా,డిసెంబర్09,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలో లగడపాటి నాగేశ్వరరావు మరణించిన విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అక్కడికి వెళ్లి లగడపాటి నాగేశ్వరరావు భౌతికఖాయం వదనద పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం లగడపాటి నాగేశ్వరరావుకు కుటుంబ సభ్యులను మదన్‌లాల్ పరామర్శించి ఓదార్చారు. నివాళి అర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వనమా విశ్వేశ్వరరావు, మాదినేని ప్రసాద్, మాచర్ల ఆదినారాయణ, కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, నల్లబోలు వెంకటరెడినడ, దాసరి శ్రీనివాసరావు,



ఏదునూరి శ్రీనివాసరావు, దొంతెబోయిన గోపి, కారుకొండ బోస్, మాచర్ల నరేష్, సింగరపు నరేష్, బత్తుల లింగారావు, వల్లెపు రాము, బత్తుల వెంకటేష్, తోటకూర వీరబాబు, మాచర్ల శంకర్, గుగులోతు శివ తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## లక్ష్మీనారాయణకు నివాళి అర్పించిన మదన్‌లాల్



*వైరా,డిసెంబర్09,ప్రభాతవార్త:*

వైరా జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ భర్త గుజ్జు లక్ష్మీనారాయణ మరణించిన విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ తల్లాడ వెళ్లి గుజ్జు లక్ష్మీనారాయణ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం జెడ్పిటిసి నంబూరి కనకదుర్గను మదన్‌లాల్ ఓదార్చారు. నివాళి అర్పించిన వారిలో వైరా మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, ఏదునూరి శ్రీనివాసరావు, కామినేని శ్రీనివాసరావు, మేదరమెట్ల రాము, దొంతెబోయిన గోపి, అప్పం సురేష్, అయినాల కనకరత్నం, బత్తుల లింగారావు, సంగరపు నరేష్, తోటకూర వీరబాబు, కారుకొండ బోస్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సోనియాగాంధి జన్మదిన వేడుకలు



*వైరా,డిసెంబర్09,ప్రభాతవార్త:*

వైరాలో స్థానిక కాంగ్రేస్ కార్యాలయం నందు యుపిఏ మాజీ చైర్మన్, మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, రాష్ట్ర మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ పాల్గొని సోనియా జన్మదిన కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. మాట్లాడుతూ సోనియాగాంధి దయ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, మిట్టపల్లినాగేశ్వరరావు, రేచర్ల నాగేశ్వరరావు, ఫనితి సైదులు, నంద్రు నాగరాజు, వెంపటి రంగారావు, సూర్యదేవర శ్రీధర్, గుడిమళ్ళ రత్తయ్య, గుత్తికొండ వీరబాబు, తేజావత్ రామకృష్ణ, కర్నాటి హనుమంతరావు, ఐలూరు మోహన్‌రెడ్డి, రేచర్ల పుల్లయ్య, రేచర్ల సత్యం, కంభంపాటి సత్యనారాయణ, కొమర్నేని కిరణ్, బొర్రా గోవిందరావు, జాలాది రామకృష్ణ, కట్ల శ్రీకాంత్, కన్నెగంటి హుస్సేన్, గుగులోతు లక్ష్మీనారాయణ, కట్ల సాయికిరణ్ పాల్గొన్నారు.

## కైలాసగిరి ద్వాదశ జ్యోతిర్లింగముల దివ్య దర్శనం

*వైరా,డిసెంబర్09,ప్రభాతవార్త:*



కార్తీకమాసం శివానుగ్రహానికి ఎంతో అనువైంది పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగముల రూపంలో పూజిస్తారు. శివలింగ దర్శనం మహా పుణ్యమని వైరా పరిసర ప్రాంతాల ప్రజలందరూ దేశం నలుమూలల జ్యోతిర్లింగముల ప్రతిరూపంలో ఒకచోట సందర్శన ఉంటుందని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరయ్య విశ్వవిద్యాలయం బ్రహ్మకుమారి స్థానిక సేవ కేంద్రం నందు 8వ తారీఖు నుండి 12వ తారీఖు వరకు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8గంటల వరకు జ్యోతిర్లింగముల ప్రతిరూపములను ఒకేచోట ఉంచి పూజిస్తారని బ్రహ్మకుమారి సేవా నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం కార్తీక దీపోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. స్థానికులు పెదనద ఎత్తున పాల్గొని మహిళలు దీపోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరయ్య విశ్వవిద్యాలయ నిర్వాహకులు వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, స్వచ్ఛంద సేవా సంఘకర్త మాదినేని నాగరాణి, మహిళల ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు





దుమ్ముగూడెం, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ 78వ జయంతి వేడుకలను దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం రాష్ట్రంలో మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే పథకానికి శ్రీకారం చుట్టడం సంతోషించదగ్గ విషయమని, అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను 100 రోజుల్లో అమలు చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సంక్షేమం అభివృద్ధి చేస్తుందని ఆయన అన్నారు. అనంతరం దుమ్ముగూడెం పీహెచ్‌సీలోని రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బైరెడ్డి సీతారామారావు, కుంజా శ్రీనివాసరావు, శిరపు అప్పలరెడ్డి, బత్తుల రమేష్, సందీప్, లంకా శివకుమార్, జిలకర వెంకటేశ్వరరావు, సందీప్, సంపత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో శనివారం పినిపాక నియోజకవర్గ బీ బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నాటి తెలంగాణ కలను సాకారం చేసిన సోనియా గాంధీని తెలంగాణ ప్రజలు గుర్తుంచుకొని ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. నిధులు నీళ్లు నియామకాలు అనే నినాదంతో పోరాటం చేసి సాధించిన తెలంగాణ ఈ పది సంవత్సరాల కాలంలో ఆ ఊసే లేకుండా అవినీతి పాలన చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించారని పేర్కొన్నారు. దొరల పాలనకు చరమగీతం పాడి ప్రజాపాలనకు కాంగ్రెస్ పార్టీ సోనియమ్మ ఆశీస్సులతో శ్రీకారం చుట్టారని తెలియజేశారు. తెలంగాణ అంతా సంక్షేమ పథకాలలో ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు మంద నాగరాజు, న్యాయవాది, జిల్లా యువజన నాయకులు భజన సతీష్, నాగ మురళి, పోలుగొండ ప్రభాకర్, చందర్రావు, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్ రెడ్డి, జనార్ధన్ రావు, మహిళలు, మండల అధ్యక్షులు భూక్య సుగుణ, నందిపాటి కళావతి, నందిపాటి రాములు, పద్మ, రాధా కుమారి పాల్గొన్నారు.


## మంత్రులను కలిసిన బెల్లకొండ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



హైదరాబాదులో పలువురు మంత్రులను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిఓల తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లులను కలిసి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సాకేతపురిలో అయ్యప్ప స్వామికి ఇరుముడులు



సారపాక, ప్రభాతవార్త: దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం పారిశ్రామిక ప్రాంతమైన సాకేతపురి సారపాకలో గత 41 రోజులుగా అయ్యప్ప స్వామి దీక్షను నిష్ఠలతో పాటిస్తూ శనివారంతో దీక్ష పూర్తి అవుతున్న సందర్భంగా మేడూరి వెంకట రవితేజ స్వామి, చామంతి వాసు స్వామి వారి యొక్క ఇరుముడిని కేరళలో గల అయ్యప్ప స్వామి సన్నిధికి తీసుకొని, అచ్చట స్వామికి సమర్పించుట కొరకు శనివారం ఉదయం 6:30 గంటలకు ఆదివారం సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించి, స్థానిక రాము గురుస్వామి వారి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టించుకొని అయ్యప్ప స్వామి సన్నిధికి శనివారం ఉదయం 7 గంటలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ స్వామి, ప్రశాంత్ స్వామి, సాకేతపురి ఆంజనేయస్వామి సేవా సమితి సభ్యులు ఎం.వి.సుబ్రహ్మణ్యం, నాగభూషణ శాస్త్రి, సురేష్, సత్తిబాబు, అదిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో చాకలలి ఐలమ్మ సెంటర్ వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. 5 కేజీల భారీ కేక్ కట్ చేసి, నాయకులు, కార్యకర్తలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు మార వెంకటేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఆవుల నాగిరెడ్డి, చంచలపు శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, ఎడమకంటి పెద్ద రోషిరెడ్డి, కాట వెంకటరామిరెడ్డి, పాలెం లక్ష్మిరెడ్డి, పోతిరెడ్డి లక్ష్మణ్ స్వామి రెడ్డి, భానోత్ రాందాస్, ముదిగొండ వీరన్న, చెంచలపు సత్తిబాబు, సరోజ, ఉమా, కొండపల్లి రాంబాబు, చంచలపు వెంకటరమణ, సత్తెనపల్లి రమేష్, ముత్యాలరావు భద్రం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన సంబురాలు



చర్ల ప్రభాతవార్త: చర్ల మండలంలోని గొల్ల కట్ట వీధిలో సోనియా గాంధీ 77వ పుట్టినరోజు సందర్భంగా తాటి రామకృష్ణ ఆధ్వర్యంలో గొల్లకట్ట వీధిలో ఉన్న గ్రామస్తులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నేతి మిఠాయిలు తినిపించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు సోనియా గాంధీకి ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతనలో శనివారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని అమలు చయడంతో మండల కేంద్రంలో గొల్ల కట్ట వీధిలో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల కట్ట యూత్ యాలం రమేష్, ఉపసర్పంచ్ సిరపురపు శివ, వార్డు మెంబర్ మద్దిబోయిన సత్యనారాయణ, బైరెడ్డి జగదీష్, ముత్యాల చరణ్ తేజ, కడెం లోహిత్, కాంగ్రెస్ పార్టీ పలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన రోషి రెడ్డి



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను శనివారం హైదరాబాదులోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడమ కంటి రోజు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించి సీతారాముల స్వామి విగ్రహాన్ని బహుకరించారు. స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు మాదినేని వెంకటేశ్వరరావు, ఎడమకంటి పిచ్చిరెడ్డి, యూత్ నాయకులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, నిమ్మల హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చైతన్యవంతులు కావాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహనతో చైతన్యవంతంగా మహిళలు తయారు కావాలని ఐద్వా పట్టణ కార్యదర్శి డి.సీతాలక్ష్మి కోరారు. శనివారం పట్టణంలోని రాజుపేట సెంటర్‌లో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈ సెమినర్‌లో ఐద్వా పట్టణ కార్యదర్శి డి.సీత లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు నాదెళ్ల లీలావతి మాట్లాడుతూ.. మహిళలపై హింస రోజురోజుకీ పెరుగుతోందని, నవంబర్ 25వ తారీకు నుంచి డిసెంబర్ 10వరు హింసపై సెమినార్లు జరుగుతాయని తెలిపారు. మహిళలపై దాడులు, హత్యచారలు, హత్యలు విపరీతంగా పెరుగుతూనే ఉన్నాయని, మహిళలపై దాడులు అరికట్టే దానిలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర కమిటీ మోడీ విఫలమాయ్యరని, కొత్తగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలపై జరుగుతున్న హత్యలు, హత్యాచారాలు అరికట్టలని తెలంగాణ ముఖ్యమంత్రిని ఐద్వా భద్రాచలం పట్టణ కిమటీ కోరారు. ఈ కార్యక్రమంలో జి.రాధా, కె.రమణ, ఎస్‌కే.చోటమ్మ, డి.కనకశ్రీ, పి.మంగమ్మ, పి.లక్ష్మీకాంత, సిహెచ్.ఐమావతి, రాధా శ్రీదేవి, చుక్కమ్మ, ఇంద్రజ, సీత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కామేపల్లి,డిసెంబర్ 9, ప్రభాతవార్త : కామేపల్లి మండలంకేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో డా॥ నెల్లూరి చందన, డా॥ జి శిరీషల ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం జరుపుకున్నారు. కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆట పాటలతో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఈ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త: పట్టణంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ చింతిరాల రవికుమార్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లోని రోగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీ జన్మదిన శుభ సందర్భంగా రాష్ట్రంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు పథకం అమలు చేయడం చాలా సంతోషకరమని, అలాగే నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు సైతం త్వరలోనే అమలులోకి వచ్చి తెలంగాణ పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, మహిళా జిల్లా కార్యదర్శి పందాల సరిత, మైనార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు హసీనా వసీమా, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కళ్యాణి కుమారి, జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పౌల్ రాజు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*కోదాడ రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం పట్టణంలో, మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ పట్టణ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా వద్ద సోనియా చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలను రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండవ రోజునే జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఎవరు ఏది మాట్లాడినా తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీనే అన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో సుభిక్షంగా ప్రజలు ఉండే విధంగా పాలన ఉంటుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఆశలను, కోరికలను తీర్చే విధంగా ప్రభుత్వ విధానాలు రూపొందించబడతాయన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ప్రభుత్వ విధానాలను అవగతం చేసుకుంటూ



ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ కోశాధికారి గరిణె శ్రీధర్, నాయకులు బషీర్, పార సీతయ్య, డేగ శ్రీధర్, కందుల కోటేశ్వరరావు, తెప్పని శ్రీనివాసరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*అనంతగిరి, డిసెంబర్ 9 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాందీ పుట్టిన రోజు వేడుకలను శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసు z శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల ఆదేశాల మేరకు కోదాడ డిపోలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహిళలకు సోనియాగాంధీ పుట్టినరోజు కానుక ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేశారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని మహిళలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వరరావు, బుర్ర పుల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుకుల గోపాల్‌రెడ్డి, నాగుల్ మీరా, ఈదుల కృష్ణయ్య, గుర్రం వెంకటరెడ్డి, జొన్నలగడ్డ కోటేశ్వర రావు, బాబూరావు, రామ కోటయ్య, దారావత్ సైదులు, రాఘవరెడ్డి, పరశురాములు, హత్యానాయక్, కనగాల వీరయ్య, బోర వెంకటేశ్వర్లు, హరిప్రసాద్, జా ్ఞనేందర్‌రెడ్డి, ముత్తినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం ప్రారంభం

*కోదాడ రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం రాష్ట్ర వ్యాప్తంగా శనివారం మద్యాహ్నాం ప్రారంభించబడింది. ఇందులో భాగంగా కోదాడ బస్ డిపోలో ఆర్డీవో సూర్యనారాయణ ముఖ్య అతిధిగా పాల్గొని పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు సున్నా విలువ కలిగిన టికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం మహిళల పాలిట వరం అన్నారు. విద్యార్థినిలు, ప్రైవేట్ ఉద్యోగినిలు, గృహిణులకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన రెండవ రోజే ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు పథకాలను శనివారం నుండే అమలు చేయడం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర



ప్రజల ఆకాంక్షలను తీర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసు ్తందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీహర్ష, నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, పార సీతయ్య, బషీర్, బాల్‌రెడ్డి, చింతలపాటి శ్రీనివాసరావు, వంగవీటి గురునాథం, గరిణె శ్రీధర్, ఒరుగంటి పాండు, కనమర్లపూడి వెంకన్న, షమీ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు


*నడిగూడెం, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి సోనియా గాంధీ రుణం తీర్చుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపధ్యంలో రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బడేటి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, గుర్రం నీలిమా గాంధీ, ఎంపిటిసి గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రమేష్‌ప్రసాద్, బాణాల నాగరాజు, భిక్షపతి, రేపాల పురుషోత్తం, పందిరి వెంకటరెడ్డి, అంజి, పల్లపు శ్రీనివాస్, గుండు విజయరామారావు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభం

*మర్రిగూడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత ్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం సదుపాయాన్ని కల్పించింది. దీనిలో భాగంగా శనివారం మండల పరిధిలోని మేటిచంద్రాపురం గ్రామంలో సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్న రవి ప్రారంభించారు. మేటిచందాపురం గ్రామం నుండి ఇబ్రహీంపట్నం వెళ్లే బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల యాదయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*బోనకల్, డిసెంబర్ 09, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర తొలి, మలి విడత అమర వీరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు శనివారం గిరిజన కాలనీలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గిరిజన కాలనీలో కాంగ్రెస్ నాయకులు, కేక్‌కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిపినాయక్, బానోత్ శ్రీను, బానోత్ వెంకటేశ్వర్లు, భూక్యా బాలకృష్ణ, గుగులోత్ చందు, భూక్యా జ్వాల, రాంబాబు, బానోతు జ్వాలా, బోడ గోపి, బదావత్ సుధీర్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, బానోతు ధనుష్, బానోత్ గోపి తదితరులు నాయకులు, పాల్గొన్నారు.

# ఓసీలో బొగ్గు వెలికితీసే యంత్రాన్ని ప్రారంభించిన జీఎం



*సత్తుపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలంలోని కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో బొగ్గు వెలికి తీయడానికి రూ. 48 లక్షల 17 వేల విలువైన షావెల్ యంత్రాన్ని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు శనివారం ప్రారంభించారు. ఈ యంత్రం ద్వారా ఓసీలో బొగ్గు ఉత్పత్తని వేగవంతంగా తీయడానికి ఉపయోగపడుతుందని కిష్టారం ఓసీలో నిర్దేశించిన బొగ్గు లక్ష్యం చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఓసీలో బొగ్గు ఉత్పత్తి చేసేటప్పుడు రక్షణతో కూడుకున్న చర్యలు తీసుకునే విధంగా ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని జీఎం షాలెం రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో ఓసి పివో ఎంవి. నర్సింహారావు, ఏరియా ఇంజనీర్ వి.దుర్గాప్రసాద్, ప్రాజెక్టు ఇంజనీర్ రమణారావు, ప్రాజెక్టు మేనేజర్ బుడగం రామకృష్ణ, రక్షణ అధికారి గోపి కిషోర్, ఇంజనీర్లు జగదీష్, మాధవరావు,సానె కంపెనీ మేనేజర్ తిరుపతి, సంక్షేమ అధికారి విజయ్ సంధీప్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మీ పథకం ప్రారంభంన

*సత్తుపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*



సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో మహాలక్ష్మి పథకం కింద మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయ వచ్చని ప్రభుత్వం ప్రకటించ డంతో శనివారం సత్తుపల్లి డిపోలో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి, కల్లూరు ఏసిపి బి. రామానుజం, మున్సిపల్ కమిషనర్ కోడూరి సుజాతలు ఇక్కడ ఖమ్మం వెళ్లే మహిళలు ఉచితంగా వెళ్లేందుకు ఈ బస్సును లాంఛనంగా ప్రారంభించారు. డిఎం రాజ్యలక్ష్మి మహిళలు బస్సులో ఉచిత ప్రయాణం రాష్ట్ర సరిహద్దుల వరకే ఉంటుందని, సరిహద్దు దాటిన తరువాత బస్సులలో ప్రయాణించే మహిళలు టికెట్టు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి గుర్తింపు కార్డు లేకున్నా వారిని ఉచిత ప్రయాణానికి అనుమతిస్తామని డిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్ పర్సన్ తోట సుజలరాణి, సిఐ జె. మోహన్‌బాబు, అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ, ఎంఎఫ్ సాహితి, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్‌రావు, మొరిశెట్టి సాంబశివారవు (సాంబ), కౌన్సిలర్ మందపాటి పద్మవతి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




# ఆప్మెల్‌ను సింగరేణికి తరలించాలి

## వర్క్‌షాప్‌లను బలోపేతం చేయాలి: మాధవ్‌నాయక్





**కొత్తగూడెం, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ సెంట్రల్ వర్క్‌షాప్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ ద్వార సమావేశం జీవీ కృష్ణారెడ్డి కార్పోరేట్ ఉపాధ్యక్షుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ పి.మాధవ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తంగా బొగ్గు గనులు అనుసంధానంగా ఉన్న ఉత్పత్తి, మెయింటినెన్స్ చేస్తున్న వర్క్‌షాప్‌లు నానాటికీ బలహీనపడుతున్నాయని, సరైన పనులు లేక యంత్రాలన్నీ పడావు పడుతున్నాయన్నారు. అందువల్ల తెలంగాణలోని సింగరేణి ప్రాంత యువకులకు నైపుణ్యం గల కార్మికులు, ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయని, వందల సంఖ్యలో కార్మికులతో కళకళలాడే వర్క్‌షాప్‌లు రోజురోజుకు నిర్వీర్యం అవుతున్నాయన్నారు. విజయవాడ కొండపల్లిలోని ఆప్మెల్‌కు ఆర్డర్ ఇచ్చి సంస్థపై ఆర్థిక భారాన్ని పెంచుతూ ఉద్యోగస్తులను తగ్గిస్తున్నారని, ఏపీలోని ఆప్మెల్‌ను వెంటనే సింగరేణికి తేవాలని కోరారు. ఈ గుర్తింపు ఎన్నికల్లో బీఎంఎస్‌ను గెలిపిస్తే ఇవన్నీ సాధ్యమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లట్టి జగన్‌మోహన్, ఊట్ల గణేష్, నరేంద్రబాబు, సంగెం చందర్, రాంసింగ్, మోహన్, వీరయ్య, వీరకుమార్, అల్లి ప్రకాశ్‌రావులు పాల్గొన్నారు.

# అన్ని బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలి

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**



టీఎస్ఆర్‌టీసీ లోని అన్ని బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం కల్పించాలని ఎంపీటీసీ కొల్లు పద్మ అన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ మా మహిళలను గౌరవించి టీఎస్ ఆర్‌టీసీ బస్సుల్లో ప్రయాణం కల్పించడం సంతోషంగా ఉందని అన్నారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులకు మాత్రమే అనుమతి అంటే ఆర్‌టీసీ బస్సుల్లో అన్నప్పుడు ఆర్‌టీసీగా ఉన్న మిగతా బస్సులకు వర్తించవా మహిళలు అంటే అంత చిన్న చూపు మీకు మహిళలకు, మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న ప్రభుత్వం తొలిరోజుల్లోనే మహిళలను ఇంత బాగా గౌరవించారు. ఇంకా ముందు ముందు ఎలా ఉండబోతోందో ఏమో అని తెలంగాణ రాష్ట్ర మహిళలు అందరూ భయపడుతున్నారు.

# చంద్రుగొండకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి



**చంద్రుగొండ, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చంద్రుగొండకు టీఎస్ ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు కొత్తగూడెం డీఎంను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చంద్రుగొండ మండలానికి గతంలో కానీ, నేడు కానీ బస్సు సౌకర్యం లేదని, నిత్యం వందలాది మంది ప్రజలు ఆస్పత్రులు, బ్యాంకులు, ఇతర వ్యక్తిగత పనుల మీద నిత్యం ప్రజలు ప్రయాణం చేయడం జరుగుతుందని, టీఎస్ ఆర్‌టీసీ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రధానంగా ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, జూలూరుపాడు మీదుగా ఖమ్మం వెళ్లడానికి, అదే విధంగా కొత్తగూడెం, చంద్రుగొండ, జూలూరుపాడు, సుజాతనగర్ మీదుగా కొత్తగూడెంకు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, చంద్రుగొండ సీపీఎం మండల కమిటీ సభ్యులు రాయి రాజా, పార్టీ మండల నాయకులు ఎస్‌కే నాగుల్ మీరా, జల్లిపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**చుంచుపల్లి, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండలంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొని కేక్ కట్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లిగా సోనియాగాంధీ పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందని, రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అరాచకమైన వ్యతిరేక పాలన అందించినందున ప్రభుత్వాన్ని కూల్చివేసి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన రాష్ట్ర ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడే నిజమైన తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్న ఆనందం రాష్ట్ర ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రజా పాలన ప్రతి సామాన్యుడికి రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ పాలన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తూము చౌదరి, ఆళ్ల మురళి, డాక్టర్ శంకర్ నాయక్, గిడ్ల పరంజ్యోతిరావు, శివకుమార్, తోట దేవీ ప్రసన్న, పెద్దబాబు, చీకటి కార్తీక్, పూనెం శ్రీను, గౌస్ పాషా, ఆయుబ్ ఖాన్, కనకరాజు, ఖామర్, లక్ష్మణ్, అగర్వాల్, సత్యనారాయణరెడ్డి, వనమా రాము, రాము, సంపత్, వెంకటేషన, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పాల్వంచలో మహాపడిపూజ



**పాల్వంచ, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**
పాల్వంచలోని రుక్మిణి రాధాకృష్ణ దేవాలయంలో శ్రీధర్మశాస్త్రా అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం రాత్రి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేటీపీఎస్ 5,6,7 దశల సీఈలు, ఇంజనీర్లు, అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చెరుకు అశోక్, హరి రమేష్, చెరుకు అయోధ్య, రాంబాబు, రెడ్డి, వెంకటేశ్వర్లు, కందుకూరి శ్రీనివాస్, కేశవన కోటేశ్వరరావు, ధర్మరాజు, శ్రీనివాస్, పిట్ట వెంకట్‌రెడ్డి, వీరనారాయణ, నరసింహారావులు పాల్గొన్నారు.

# వనమాను కలిసిన జెడ్పీచైర్మన్

**పాల్వంచ, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**
జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా కంచర్ల చంద్రశేఖర్‌రావు శనివారం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును పాత పాల్వంచలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాన్ని అందించారు.,



# నేడు ఆర్యవైశ్యుల కార్తీక వన సమారాధన

## మండల అధ్యక్షుడు ఉడత వెంకటేశ్వరరావు

**జూలూరుపాడు, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**
మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం కాకర్లలోని సంతాన వేణుగోపాల స్వామి ఆలయం సమీపంలో ఉన్న కూరపాటి కృష్ణారావు మామిడ తోటలో కార్తీక వన సమారాధన (వనభోజనాలు) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుడు ఉడత వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు ఉడత వేణుగోపాలరావులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ రమా సత్యనారాయణస్వామి వ్రతం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మండలంలోని ఆర్యవైశ్య సోదరులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**పినపాక, డిసెంబర్ 09, ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ పుట్టిన రోజున ప్రత్యేక తెలంగాణ ప్రకటన వచ్చిందని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష తీర్చి తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాథం అన్నారు. ఇ.బయ్యారం క్రాస్ రోడ్డులో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధుల మధనయ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. జానంపేట, దుగినేపల్లి, పినపాక పలు గ్రామాల్లో కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గట్ల శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ లక్షలాది మంది తెలంగాణ బిడ్డలకు నేను ఉన్నా అంటూ భరోసా ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైందని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందన్నారు. మార్పు కోసం ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారాన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన నాయకులు కొర్స ఆనంద్, సీనియర్ నాయకులు గీదాసాయి, పొనుగోటి చందర్‌రావు, కొమరం వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి శ్రీనివాసరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రాధ, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అచ్చ నవీన్, భూపాలపట్నం సర్పంచ్ కృష్ణం రాజు, పోట్లపల్లి సర్పంచ్ కళ్యాణి, ప్రజాప్రతినిధులు, పొంగులేటి అభిమాని, కాంగ్రెస్ నాయకులు ఉడుముల రవి, చంద్రరావు, ఎట్టి సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజా ఆరాధ్యదైవం సోనియమ్మ

**పాల్వంచలో ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు.. కేక్ కట్ చేసిన కొత్వాల శ్రీనివాసరావు**



**పాల్వంచ, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పాల్వంచలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. శనివారం పాల్వంచలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. బర్తడే కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. బాణసంచా పేల్చారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... గతంలో యూపీఏ సర్కార్ పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ, ప్రధానిగా అయ్యే అవకాశం ఉన్నప్పటికీ పదవీ దాహం లేకుండా పదవిని త్యజించిన ఆదర్శ మహిళ సోనియాగాంధీ అని కొనియాడారు. సోనియా నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిందని, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిల నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నూకల రంగారావు, బద్ది కిషోర్, కొండం వెంకన్న, చీకటి కార్తీక్, కందుకూరి రాము, పిట్టల రాము, బట్టు మురళీ, మధు, బాదర్ల జోషి, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, దారా చిరంజీవి, వజ్జల రాము, శిరసాని రమణ, నవభారత్ కోటి, కొమ్మరాజు విజయ్, ఉపేందర్, పులి సత్యనారాయణ, పాబోలు నాగేశ్వరరావు, గోపీ, రాంబాబు, గంధం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత పోటీల్లో త్రివేణి విద్యార్థుల ప్రతిభ

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:** స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్ఎస్‌వీఎస్ సాయి మణికంఠ గీతా జయంతి సందర్భంగా వివేకానంద స్కూల్‌లో జరిగిన భగవద్గీత కంఠస్త పోటీల్లో పాల్గొని ప్రతిభ కనపర్చి ద్వితీయ స్థానాన్ని సాధించాడు. జిల్లాస్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఈవో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్యలు అభినందించారు.



# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**సంబురాల్లో మునిగితేలిన కాంగ్రెస్ నాయకులు**

**చంద్రుగొండ, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలోని కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం మండల ప్రధాన సెంటర్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఘనంగా సంబురాలు నిర్వహించారు. ముందుగా ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి సన్నిహితుడు, అభిమాని సారేపల్లి శేఖర్ అధ్యక్షతన భారీ కేక్ ఏర్పాటు చేసి మండల కమిటీ నాయకులందరూ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, బ్రెడ్, పళ్లను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోనే ఈ రోజు అసలైన సంబురాలు జరుపుకుంటున్నారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తెలంగాణ రాష్ట్రం ప్రజలు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓట్ల ద్వారా తీర్చుకున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులకు అఖండ మెజార్టీని కట్టిపెట్టారన్నారు. సీఎంగా రేవంత్‌రెడ్డి ఆదేశాలతో సోనియమ్మ జన్మదిన వేడుక సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరితో ఔరా అనిపించే విధంగా మిగిలిన నాలుగు హామీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భోజ్యా నాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సారేపల్లి శేఖర్, ఉప్పులత ఏడుకొండలు, గోవిందరెడ్డి, కేశబోయిన నరసింహారావు, నల్లమోతు రమణారావు, బడుగు కృష్ణవేణి, రామారావు, రామకృష్ణ, కిషన్ గౌడ్, శంకర్, రుక్మిణి, కుమారి తదితరులు పాల్గొన్నారు.





## ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం

**ఆళ్ళపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ సరిహద్దుల వరకే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఏసి,రాజదాని బస్సులలో మినహా పల్లెవెలుగు,ఎక్స్‌ప్రెస్‌బస్సుల్లోనే ఉచిత ప్రయాణం ఆనందోత్సవాలతో కేక్ కట్ చేసి బస్సుఎక్కి ఉచిత ప్రయాణం చేసిన మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం రానే వచ్చింది తొలిసారిగా 6 గ్యారేంటీల మీద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోలిసంతకం పెట్టగానే రెండు హామీలు అమలు చేయడంతో 9 వ తారీకున సోనియా గాంధి పుట్టిన రోజు సందర్భంగామహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సుప్రయాణం కల్పించడంతో శనివారం మండలకేంద్రంలో మర్కోడు గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామనర్సయ్య తాళ్లపల్లి వెంకన్న ఆధ్వర్యంలో మహిళలుసోనియా గాంధి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్అదికారంలోకి రాగానే ఇచ్చిన 6 గ్యారెంటీలలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సుసౌకర్యం కల్పించడంతో మహిళలు హర్షం వెక్తం చేశారు.అనతంరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మ్యానిపోస్ట్‌లో పెట్టిన 6 గ్యారేంటీల పథకాలను మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తోలి సంతకం పెట్టగానే మహాలక్ష్మీపథకంలో మహిళలకు ఉచిత ఆర్టీసీప్రయాణ సౌకర్యం కల్పించిందని మహిళలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైన పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణం చేయవచ్చని వారం రోజులవరకు ఎలాంటి ఆదారాలు లేకపోయిన మహిళలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేయవచ్చని వారన్నారు.ఈలోపు ఉచిత ప్రయాణం టిక్కెట్లు వచ్చిన తర్వాత ఏదైనా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నట్లు గుర్తింపు పొందిన కార్డును మహిళలు తీసుక వెళ్లాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సీనియర్ నాయకులు పడిగే సమ్మయ్య రామరావు,మహ్మద్ అతహర్ సుతారి క్రిష్ణ,కొమరం ప్రభాకర్, కెక్కర్ల సునిత,కుర్రకమల,తదితరులు పాల్గోన్నారు.






## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు




**జూలూరుపాడు, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, శివాలయం చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు,నున్నా రంగారావు, వేల్పుల నరసింహారావు, రామిశెట్టి నాగేశ్వరరావు, బానోత్ ధర్మా, మాచినేని సత్యనారాయణ, కోటా కుమార్, రాందాస్, తోట శ్రీను, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో మహాలక్ష్మీ పథకం ప్రారంభం



**పాల్వంచ, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లోని మహాలక్ష్మీ పథకంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రారంభం సందర్భంగా పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో బస్సులో ఎక్కిన మహిళలకు పుష్పగుచ్చాలు అందించారు. సోనియా గాంధీ జన్మదినాన్ని బస్టాండ్ కాంప్లెక్స్‌లో నిర్వహించారు. కేక్ కట్ చేశారు. అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఇచ్చిన మాటతప్పకుండా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం హర్షణీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాది అయితా గంగాధర్‌రావు, బత్తుల వెంకటేశ్వర్లరావు, కొండం వెంకన్నగౌడ్, కొర్రాజుల విజయ్, చాందనపాషా, లక్ష్మీరెడినడ, సుజాత, కట్టా సోమయ్య, బట్టు మురళీ నాయక్, సూర్యకిరణ్, ఒలపల్లి రాంబాబు, ఇమ్మానుయేల్, వానపాకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కొత్తగూడెం, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:** విద్యుత్‌లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లలో మరమ్మతుల కోసం ఆదివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు కొత్తగూడెం ఏడీఈ హేమచంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని, పెద్దబజార్, చిన్నబజార్, మేదరబస్తీ, నేతాజీ మార్కెట్ ఏరియా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

# జెడ్పీ చైర్మన్‌గా 'కంచర్ల' బాధ్యతలు స్వీకరణ

**- నియామక ఉత్తర్వులు అందజేసిన సీఈవో**

**కొత్తగూడెం, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**

జిల్లా పరిషత్ చైర్మన్‌గా కంచర్ల చంద్రశేఖర్‌రావు శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్పీ కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జెడ్పీ సీఈవో విద్యాలత ఆయన నియామక ఉత్తర్వులు అందించారు. జెడ్పీ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది, జడ్పీటీసీలు, పలువురు ప్రజా ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ.. నాకు ఈ అవకాశం లభించడం చాలా సంతోషంగా ఉంది. జలగం వెంగళరావు, చేకూరి కాశయ్య, కోరం కనకయ్య జెడ్పీ చైర్మన్లుగా చేశారని, వారి స్థానాల్లో ఇప్పుడు తాను కూడా జెడ్పీ చైర్మన్‌గా కూర్చోవడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. 50 ఏళ్ల రాజకీయ జీవితంలో మంచి పదవి లభించింది. తెలంగాణ ఉద్యమంలో కూడా నేను పనిచేశాను. కాంగ్రెస్ పార్టీకి సానుభూతి కుటుంబం మాది. 30 ఏళ్ల



కొత్తగూడెం ప్రధాన రహదారి పక్కన ఉన్న భవనాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ఇచ్చాం. 1991లో సొసైటీ చైర్మన్‌గా పనిచేశాను. అనంతరం డీసీసీ సెక్రటరీగా కూడా పనిచేశారు. 2006 నుంచి 2008 వరకు బీఆర్ఎస్‌లో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 2008 నుంచి 2010 వరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా ఆయన పనిచేశారు. 2019లో జరిగిన ఎన్నికల్లో చుంచుపల్లి జెడ్పీటీసీగా ఎన్నికై జెడ్పీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం జెడ్పీ చైర్మన్‌గా ఉన్న కోరం కనకయ్య ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో సీటు ఖాళీ



అయింది. వైస్ చైర్మన్‌గా ఉన్న కంచర్లను జెడ్పీ చైర్మన్‌గా పూర్తి అధనపు బాధ్యతలు అప్పగించారు.

**– కలెక్టర్‌ను కలిసిన నూతన జెడ్పీచైర్మన్**

జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కంచర్ల చంద్రశేఖర్‌రావు శనివారం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలను ఐడీవోసీలోని ఆమె కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన జెడ్పీ చైర్మన్‌ను సీఈవో విద్యాలత, డిప్యూటీ సీఈవో నాగలక్ష్మిలు అభినందించారు.



## మరమ్మతులు చేయండి మహాప్రభో ..!

**-ములకపాడు వద్ద ఆర్ అండ్ బీ ప్రధాన రహదారిపై భారీ గోతులు**

**-తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

భద్రాచలం – చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలంలోని ఆర్ అండ్ బీ ప్రధాన రహదారిపై పలు గ్రామాల వద్ద భారీ గోతులు పడ్డాయి. దీంతో ప్రధాన రహదారిపై వెళ్ళే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు అవుతున్నారు. ఇటీవల వెంకటాపురం, చర్ల మండలాల నుండి ఇసుక లారీలు అధిక లోడ్‌తో భద్రాచలం మీదుగా హైద్రాబాద్ వెళ్ళడంతో ఆర్ అండ్ బీ ప్రధాన రహదారిపై భారీ గోతులు పడ్డాయి. ఈ భారీ గోతులను త్వరితగతిన మరమ్మత్తులు చేయాలని వాహనదారులు కోరుకుంటున్నారు. నిత్యం భద్రాచలం నుండి చర్ల వైపు వందల వాహనాలు వెళ్తుంటాయి. అలాగే పర్ణశాలకు వెళ్ళే యాత్రికులు కూడా గోతుల వద్ద అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో రహదారిపై ఉన్న గుంతలు కనపడక పలు ప్రమాదాలు చోటుచేసుకుంటు న్నాయి. వివిధ పత్రికల రూపాన ప్రజలు, ప్రజా ప్రతినిధుల ద్వారా ఆర్ అండ్ బీ శాఖ అధికా రులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా పట్టిం చుకున్న పాపానే పోలేదు. మండల పరిధిలోని తూరుబాక నర్సాపురం, రేగుబల్లి ములకపాడు తదితర గ్రామాల సమీపంలో రోడ్డుపై భారీ గోతులు పడ్డాయి. పలు రోడ్డు ప్రమాదాలు సంబ వించి ప్రజలు ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. అయినా అధికారులు ఎవ్వరూ పట్టిం చుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం చెందు తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భద్రాచలం, చర్ల ప్రధాన రహదారిపై ఉన్న భారీ గుంతలను మరమ్మత్తులు చేసి ప్రమాదాలు చోటుచేసు కోకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహిళలకు ఎలాంటి ఛార్జీలు లేకుండా ఉచిత బస్సు ప్రయాణం





**- మహాలక్ష్మీ పథకాన్ని జెండాఊపి ప్రారంభించిన కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**

మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల. బస్సులోని మహిళలకు ఎలాంటి ఛార్జీలు లేకుండా జీరో రుసుముతో అందజేసిన మహాలక్ష్మి టిక్కెట్ ఆర్టీసీ అధికారులు కలెక్టర్‌కు అందజేశారు. మహాలక్ష్మీ పథకాన్ని ప్రారంభించి మాతాశిశు ఆరోగ్య కేంద్రం నుంచి పల్లె వెలుగు బస్సులో కొత్తగూడెం బస్టాండ్ వరకు ప్రయాణించారు. నేటి నుంచి విద్యార్థులు, మహిళలు, మహిళా ఉద్యోగులు, ట్రాన్స్ జెండర్లు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో మన రాష్ట్రంలో ఎకనకడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించడానికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఉచిత రవాణాకు ఏదేని గుర్తింపు కార్డును ప్రయాణంలో ఆర్టీసీ సిబ్బందికి చూపించాలని అనర్నారు. ఉచిత రవాణా సౌకర్యం ప్రకటించడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, డీఎంహెచ్‌వో శిరీష, సర్వజన ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ కుమారస్వామి, ఆర్టీసీ డీవీఎం భవాని ప్రసాద్, డీఎం వీవీరావు, కౌన్సిలర్లు జమలయ్య, రూపా పాల్గొన్నారు.

## శోభాయమానంగా గోదావరి నదీ హారతి

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని గోదావరి నదికి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అర్చకస్వాములు శనివారం కార్తీక ద్వాదశిని పురస్కరించుకుని నదీ హారతి ఇచ్చారు. దేవస్థాన ఆవరణంలో ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి పాదుకలను సాంప్రదాయబద్ధంగా మేళతాళాలు, మంగళ



వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ గోదావరి తీరానికి తీసుకుని వచ్చారు. గోదావరమ్మకు చీర, సారెలు సమర్పించి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనేక మంది భక్తులు ఈ కార్యక్రమానికి తిలకించి పునీతలయ్యారు.

## ఈ నెల 11న కలెక్టరేట్‌లో ప్రజావాణి

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**

ఈ నెల 11వ తేదీన సోమవారం ఉదయం 10.30 గంటలకు ఐడీవోసీ కార్యాలయంలో జరగనున్న ప్రజావాణి కార్యక్రమాన్నిఇ అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ ప్రియాంక ఆల సూచించారు. ప్రజలు వారి సమస్యలపై లిఖిత పూర్వకంగా ధరఖాస్తును అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## యంత్రాల సాయంతో బొగ్గు ఉత్పత్తిని వేగవంతం చేయాలి

**- షావెల్‌ను ప్రారంబించిన ఏరియా జీఎం శాలెంరాజు**

**కొత్తగూడెం, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**





సింగరేణి సంస్థలో యంత్రాల సాయంతో బొగ్గు ఉత్పత్తిని వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఏరియా జీఎం శాలెంరాజు అన్నారు. శనివారం ఏరియా పరిధిలోని సత్తుపల్లిలో ఉన్న కిష్టారం ఓసీలో రూ.48.17 లక్షలతో కొనుగోలు చేసిన షానీమేక్ 1 క్యూబిక్ మీటర్‌షావెల్‌ను ఆయన పూజలు చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... రక్షణతో కూడిన ఉత్పత్తిని చేయాలని, ఈ ఏడాది కిష్టారం ఓసీకి నిర్దేశించిన లక్ష్యసాధన కోసం ఈ యంత్రం ఉపయోగపడుతుందని కొనుగోలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పీవో ఎంవీ నరసింహారావు, ఏరియా ఇంజనీర్ దుర్గాప్ర సాద్, పీఈ రమణారావు, కాలరీ మేనేజర్ రామకృష్ణ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు ఐఎన్‌టీయూసీకి ఉంటాయి

**- ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్‌బాబు**

**కొత్తగూడెం, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు ఐఎన్‌టీయూసీకి ఉంటాయని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 27న సింగరేణిలో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికలను భారీ మెజార్టీతో గెలిపించాలని, ఇందుకు సంబంధించి మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ, కోల్‌బెల్టు పరిసర ప్రాంతాల్లో పర్యటించి ఇక్కడ సింగరేణి కార్మికులతో ఒక గంట పాటు మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పెద్దపల్లి బహిరంగ సభల్లో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 20వ తేదీన ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి సంజీవరెడ్డి కోల్‌బెల్టులో పర్యటన విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జనక్ ప్రసాద్, జాతీయ కార్యదర్శి ఆర్‌డీ చంద్రశేఖర్, ఇంచార్జి వికాస్ కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజలకు వరం

## రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ. 10లక్షలు పెంపు ప్రారంభం




**ఖమ్మం, డిసెంబర్ 9, ప్రభాతవార్త ః**
రాజీవ్ ఆరోగ్య పథకం పేద ప్రరజలకు ఒక వరం లాంటిదని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శనివారం పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్దానిక ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ. 10లక్షలు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..... ప్రభుత్వంచే 2కొత్త పథకాలను ప్రజల కోసం ప్రారంభించడం సంతోషకరమన్నారు. మహిళల సాధికారతకు తొలి అడుగుగా మహాలక్ష్మీ పతకం ప్రారంభించినట్లు ఆయన అన్నారు. చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితిని రూ. 5లక్షల నుంచి 10లోలకు పెంచడం జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 1872రకాల రోగాలకు ఎంపానెట్మెంట్ ఉన్న ఆస్పత్రులలో చికిత్స అందించడం జరుగుతుందని శనివారం నుండి రూ. 10లక్షలు వరకు నగదు రహిత చికిత్స ప్రజలకు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. ఇందులో 1383సర్జరీలు, 289మెడికల్ రుగ్మతలు ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకం దేశంలో హెల్త్ ఇన్సూరెన్స్‌కు ఆదర్శంగా నిలిచిందన్నారు. వైద్యం ఏ ప్రభుత్వానికి అయిన ప్రధాన బాధ్యత అని ఆయన తెలిపారు. ఈ పథకంతో పేద ప్రజలకు లబ్ధితోపాటు, ప్రభుత్వ ఆస్పత్రులు బలోపేతం అవుతాయన్నారు. వైద్యులు, సిబ్బందికి ప్రోత్సాహకాలు అందుతాయని, ఆరోగ్య సేవలు మెరుగవుతాయని ఆయన అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీతో సదుపాయాలు, ఆస్పత్రులు ఆధునీకరణకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం రాజీవ్ ఆరోగ్యశ్రీ చేయూత పతకానికి సంబందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా॥ బి మాలతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎస్ రాజేశ్వరరావు, జిల్లా గ్రామీణాభివృద్ది అధికారిణి విద్యాచందన, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ మాధవరావు, వైద్యాధికారులు తదితులు పాల్గొన్నారు.






## కల్పవృక్ష నారసింహునికి 108 దివ్యక్షేత్రాల జలాలతో సహస్ర కలశాభిషేకం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**
శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో నిర్మించిన గో-గోవింద కల్పవృక్ష నరసింహ సాల గ్రామ ప్రారంభోత్సవ వేడుకలలో భాగంగా శనివారం 108 దివ్య దేశాల నుండి సేకరించిన జలాలతో



నరసింహునికి సహస్ర కళశాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ.. సుమారు 750 సంవత్సరాల క్రితం సాక్షాత్తు ఆ లక్ష్మీ నరసింహుడే ప్రసాదించిన కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి కల్పవృక్ష నరసింహశాల గ్రామానికి సుమారు 32 రోజులపాటు 108 దివ్య దేశాలలో సేకరించిన జలాలతో అభిషేకం చేసి లోక క్షేమం కొరకు మహాలక్ష్మి హోమాన్ని, సుదర్శన హోమాన్ని లక్ష్మీనరసింహ హోమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతినిత్యం సుదూర ప్రాంతాల నుండి ఎంతోమంది సాధారణ ప్రజానీకంతో పాటు విఐపీలు సైతం కల్ప వృక్ష నరసింహ సాలగ్రామ దర్శనార్థం ప్రతినిత్యం భద్రాచలం వస్తుంటారని, అందరికీ అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరూ దర్శించుకునే విధంగా కల్పవృక్షాన్ని కామదేనువుని ఒకే దగ్గర దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసామని, అందులో భాగంగానే శనివారం కల్పవృక్ష నారసింహ దర్శనానికి వచ్చిన భక్తులకు నరసింహ సాలగ్రామ తీర్థంతో పాటు నరసింహ రక్షణ కూడా అందజేసినట్లు తెలియజేశారు. అంతేకాకుండా ఎంతోమంది భక్తులు నరసింహ సాల గ్రామానికి ముడుపులు కట్టి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెబోయిన సారథ్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**
ఖమ్మం నగరంలోని అద్దంకి వారి వీధి యందు 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు విచ్చేసి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్బంగా కేక్ కట్ చేశారు. అదేవిధంగా డివిజన్‌లోని బావ సార్ క్షత్రియ బీసీ వర్గాలకు చెందిన ఏ.వెంకటేశ్వర్లు సావిత్రిబాయి ట్రస్ట్ ద్వారా ఎం. వెంకోజీరావు లక్ష్మీబాయి, ముత్యం చిన్నమ్మల జ్ఞాపకార్థం ఖమ్మంలో వృద్యాపంలో ఉన్నవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. బీసీ వర్గాల వారికి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం హర్షదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ సీనియర్ నాయకులు ఎం.ఈశ్వర్ లింగం, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, ఎన్.రాధాకృష్ణ, వడ్డెబోయిన శీను, వడ్డెబోయిన రామేశ్వరరావు, రాకొండే కృష్ణ, కాంగ్రెస్ నాయకులు సంపటం నరసింహారావు, ఎం.నాగభూషణం, ఏ.గిరి, ఎండి.జానీ, జీ.వెంకన్న, మహిళలు కే.అచ్యుతా,ఎస్‌కే.సైదాబీ,రమ్య,జోష్న ఉన్నారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర తొలి మలివిడత అమరవీరుల త్యాగాలను గుర్తించి, తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినందుకు, నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం, తన ఆరు గ్యారంటీలలో ఉద్యమకారుల గురించి ఆలోచన చేసి అర్హత కలిగిన ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం కేటాయిస్తానని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టడం ఉద్యమకారులకు ఇది గొప్ప గౌరవంగా, ఆత్మగౌరవంగా భావించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టినరోజును తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో ఖమ్మం మయూరి కూడలిలోని అమరవీరుల స్థూపం వద్ద జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి ఉద్యమకారుల ఐక్యతను బలంగా చాటారు. ఉద్యమకారుల కుటుంబ బాధలు చూసి చలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం రోజే ఉద్యమకారుల మీద ఉన్న కేసులను ఎత్తెస్తున్నము అని ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ బచ్చల పద్మాచారి, ఉద్యమకారులు గోపగాని శంఖరావు, అర్వపల్లి విద్యాసాగర్, పాలకుర్తి కృష్ణ, భూక్యా రాంబాబు నాయక్, దొడ్డా శ్రీనివాస్ రెడ్డి, పెళ్ళూరి విజయ్ కుమార్, ఆమరణ శ్రీను, షేక్ మస్తాన్, భట్టు రాజేందర్ నాయక్, బత్తిన మధు గౌడ్, శ్రీనివాస్ నాయక్, సోమరాజ్, యాకలక్ష్మి, నరసింహారావ్ ఐ, భూషణ్, ప్రణయ్, లక్ష్మణ్, బాలిన భాస్కర్ రెడ్డి, రెడ్డెబోయిన వరలక్ష్మి, సింగరం యాక లక్ష్మి, నీలిమా, కొప్పుల నాగమణి, సామాజిక ఉద్యమ కారుడు రహమాన్, గద్దె వెంకట రామయ్య, నాగేటి బాబు, అడపా ప్రవీణ్ కుమార్, వసీమ్, కకామ ప్రభాకర్, నేలవెల్లి వెంకటేశ్వర్లు, కరుణాకర్ గౌడ్, తీగల రాము, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలను సందర్శించిన ఏలూరు సబ్ కలెక్టర్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మం డల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ ఐఏఎస్ తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం స్వామివారిని దర్శించుకున్నారు. పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న సీతమ్మవారి పంచవటి కుటీరాన్ని నారచీరల ప్రదేశాన్ని తిలకించారు. పర్ణశాల ప్రాశస్త్యాన్ని దేవాలయ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు దేవాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 40వ డివిజన్‌లో సోనియా గాంధీ జన్మదిన వేడుకులు

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**
ఖమ్మం నియోజకవర్గం 40వ డివిజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి స్వాతంత్రం ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, సామాజిక ఉద్యమకారుడు షేక్ అబ్దుల్ రహిమాన్ సమక్షంలో, 40వ డివిజన్ స్వచ్ఛంద కాంగ్రెస్ పార్టీ అభిమాని బొల్లిపల్లి సంధ్య కేక్ కట్ చేసి ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ వర్కింగ్



ప్రెసిడెంట్ షేక్ రియాజ్, కాంగ్రెస్ అభిమానులు హాలీమా, ధనమ్మ, షేక్ రెహనా, ఆబిధ, షేక్ మున్ని, అలీం, శన్న, ప్రాంత మహిళలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.




## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



కరకగూడెం,ప్రభాతవార్త

కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.అనంతరం రోగులకు పళ్ళు ,బ్రెడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇచ్చిన మాట ప్రకారం సోనియమ్మ తెలంగాణ ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు..

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



అశ్వాపురం, ప్రభాతవార్త, డిసెంబర్ 9 :

మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎంపీపీ ముత్తినేని సుజాత బర్త్ డే కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని అరీఫా అండ్ రోష్ని, మానవీయ వృద్ధాశ్రమాల్లో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఒరుగంటి భిక్షమయ్య, కాకా అశోక్, బానోతు సదర్‌లాల్, ఒరుగంటి రమేష్, బొబ్బాల నాగేశ్వరరావు, పాడియం అనిల్‌కుమార్, భూరెడ్డి వెంకటరెడ్డి, వలబోజు మురళీకృష్ణ, అక్కినపల్లి రమేష్, మెసినా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన పాయం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 9 :

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కటుకూరి శ్రీనివాసరావు, బల్లెం సురేష్, పూనెం చంద్రశేఖర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల గుండెల్లో సోనియమ్మ ఉంటారు

### ప్రజా పాలన ప్రభుత్వంలో పేదలందరికీ న్యాయం
### మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 9 :

మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత మండల పార్టీ నాయకులు బర్త్ డే కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో సోనియమ్మ ఉంటారని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ జన్మదినం జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. డిసెంబర్ 9 తెలంగాణ చరిత్రలో ప్రత్యేకమైన రోజు అని అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. అమరవీరుల త్యాగాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. సోనియాగాంధీ తెలంగాణ వీరులు, విద్యార్థుల ఆత్మ బలిదానం చూడలేక తెలంగాణ ఇవ్వడం జరిగిందన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, కాటిబోయిన నాగేశ్వరరావు, పుచ్చకాయల శంకర్, సామ శ్రీనివాసరెడ్డి, కేవీరావు, సుబ్బారెడ్డి, తరుణ్‌రెడ్డి, శివసైదులు, ఎంకేఎం రాజు, బానోతు లక్ష్మన్, పోలమూరి రాజు, గుడిపూడి కోటేశ్వరరావు, గాండ్ల సురేష్, తాటి సావిత్రి, సౌజన్య, కనకలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

**మణుగూరు పీకే-1 సెంటర్‌లో...**

మణుగూరు పీకే-1 సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ నాయకులు సామ శ్రీనివాసరెడ్డి, కేవీ రావు, పోలమూరి రాజు, బానోతు లక్ష్మణ్, ఎంకేఎం రాజు, కురం రవి, కురం వీరన్న, ఉప్పలయ్య, సాంబశివరావు పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# బస్సుల్లో ఫ్రీ... మహిళలు హ్యాపీ

### మణుగూరులో బస్సు ఫ్రీ స్కీం ప్రారంభం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 9 :

అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహా లక్ష్మీ స్కీం మహిళలకు ఉచిత ప్రయాణం అమలులోకి రావడంతో మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీంతో బస్సులు, బస్టాండులు సందడిగా మారాయి. కండక్టర్లు మహిళలకు జీరో టికెట్ అందించడంతో ఈ పథకం తమకెంతో మేలు చేస్తుందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శనివారం మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో స్థానిక సురక్షా బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీం మహాలక్ష్మిని డిపో మేనేజర్ టి.స్వామి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక నుంచి మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని వారి జీవో టికెట్ ఇస్తారని అన్నారు. ఏదో ఒక గుర్తింపు కార్డు వెంట తీసుకుని మహిళలు బస్సుల్లో ప్రయాణించవచ్చు అన్నారు. ప్రత్యేకంగా మహిళలు కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ కనకదుర్గ, ఎస్టీ గురుకులం ప్రిన్సిపాల్ పద్మావతి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డిపో సూపరింటెండెంట్లు యాదగిరి, మూర్తి, మార్కెటింగ్ సైదులు, డీవ పీవీ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పీరినాకి నవీన్, పుచ్చకాయల శంకర్, కాటిబోయిన నాగేశ్వరరావు, సామ శ్రీనివాసరెడ్డి, కేవీరావు, సుబ్బారెడ్డి, తరుణ్‌రెడ్డి, శివసైదులు, ఎంకేఎం రాజు, బానోతు లక్ష్మన్, పోలమూరి రాజు, గుడిపూడి కోటేశ్వరరావు, గాండ్ల సురేష్, తాటి సావిత్రి, సౌజన్య, కనకలక్ష్మీ కూచిపూడి బాబు, పాల్వంచ రాములు, సర్వర్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.






# మహిళకు ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 9 :

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో చిన్నరావిగూడెం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఇల్లు కూలిపోయిన నిరుపేద మహిళ సబ్కా నాగమణికి మండల, పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం రూ.5వేలు ఆర్థిక సహాయం ఆ పార్టీ నియోజవర్గ నాయకులు పొడియం బాలరాజు, పున్నం బిక్షపతిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు లింగంపల్లి రమేష్, బోగె చందర్‌రావు, బీర రమేష్, నాగమణి, ప్రశాంత్, నారాయణమూర్తి, శివప్రసాద్, ముత్తయ్య, నాగేశ్వరారావు, సాంబశివరావు, శ్యామల, సమ్మయ్య, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయం ప్రమాణం...

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 9 :



పినపాక నియోజకవర్గం నుంచి శాసన సభ్యుడిగా ఎన్నికైన పాయం వెంకటేశ్వర్లు శనివారం రాష్ట్ర శాసన సభలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన సామాజిక కార్యకర్త బోడ లక్ష్మణ్‌రావు

పినపాక, డిసెంబర్ 09, ప్రభాతవార్త


సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఇ.బయ్యారం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, విద్యావంతులు బోడ లక్ష్మణ్‌రావు కాంగ్రెస్‌లో చేరారు. ఇ.బయ్యారం క్రాస్‌రోడ్‌లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు గోడిశాల రామనాథం పార్టీలో చేరిన లక్ష్మణ్‌రావుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాథం మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావడం శుభ పరిణామన్నారు. రిపోర్టర్‌గా అనేక సేవలందించిన బోడ లక్ష్మణ్ పార్టీలోకి రావడం సంతోషకర విషయమన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, సామాజిక కార్యకర్తల లక్ష్మణ్‌రావు తెలిపారు. దళిత బహుజన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.



# దోమల నివారణకు చర్యల నిల్

-పట్టించుకోని పాలకులు, అధికారులు -వార్డుల్లో ఫాగింగ్ నిల్ దోమల్‌ఫుల్-బుగ్గవాగు పరిసర ప్రాంతాల్లో మరి దారుణం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: చీమా చీమా ఎందుకు కుట్టావ్ అంటే నా పుట్టలో వేలెడితే కుట్టనా అన్నట్టుంది నేడు దోమల పరిస్థితి కూడా..ఎందుకంటే దోమల వ్యాప్తి తీవ్రతరం అవుతున్నా వాటి నివారణకు చర్యలు లేకపోవడంతో వాటి వ్యాప్తి పెరిగి ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చేస్తున్నాయి..దోమల వ్యాప్తిని నివారించడంలో ఇటు పాలకులు అటు అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో రోజు రోజుకు వాటి వ్యాప్తి తీవ్రమవుతూ ప్రజల ఆరోగ్యాలతో చలగాటమాడుతున్నాయనే చెప్పొచ్చు. ఇల్లెందు పట్టణంలో గడిచిన మూడు రోజులు కురిసిన వర్షంతో అప్పటికే విపరీతంగా ఉన్న దోమల బెడద మరింత పెరిగిందనే చెప్పొచ్చు. దోమల నివారణకు వార్డుల్లో బ్లీచింగ్ చల్లాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించినప్పటికీ ఆ దిశగా అధికారులు అడుగులు వేయకపోవడం వాటి అమలును పాలకులు పట్టించుకోకపోవడంతో దోమల బెడదతో ప్రజలు సాయంత్రమైతే చాలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ముఖ్యంగా పట్టణంలోని బుగ్గవాగు దోమల వ్యాప్తికి నిలయంగా ఉందనడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఈ బుగ్గవాగు పరిసర ప్రాంతంలో నివసించే పలు వార్డుల ప్రజలు సాయంత్రమైతే చాలు ఇళ్లలో నుంచి బయటకు రాకుండా తలుపులు వేసుకుని దోమల నుంచి కాపాడుకునేందుకు దోమల నివారణకు ఉపయోగపడే ఆల్‌ఔట్‌లు, అగర్‌బత్తీలను వాడుతూ తాత్కాలిక ఉపశమనం పొందుతున్నారంటే అతిశయోక్తి లేదు. చలికాలం కావడంతో సాయంత్రమైతే చాలు చల్లదనానికి దోమల వ్యాప్తి మరింత పెరిగి ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చేస్తున్నాయి. దోమల వల్ల టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని ఒక వైపు వైద్యులు జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నప్పటికీ వాటి బారి నుంచి బయటపడే అవకాశం లేకుండా పోయింది. దోమల బెడద నుంచి కాపాడాల్సిన పురపాలక



అధికారులు, పాలకులు మాత్రం ఆ దిశగా అడుగులు వేయకుండా కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నారని బుగ్గవాగు పరిసర ప్రాంత వాసులు వాపోతున్నారు. ఇక దోమల నివారణకు వినియోగించే ఫాగింగ్ మిషన్‌ను సైతం కార్యాలయంలోనే భద్రంగా భద్రపరుస్తున్నారే తప్ప వినియోగించడంలో విఫలమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వార్డుల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఫాగింగ్ చేపట్టాలని కోరుతున్నారు.

# నాగుల్ మీరా దర్గాలో అయ్యప్ప పడిపూజ

**-పెల్లుబికిన మతసామరస్యం**

**-పూజల్లో పాల్గొన్న అయ్యప్పలు..మాలిక్‌లు**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఇల్లెందు హాజరత్ నాగుల్‌మీరా దర్గా మౌలాచాంద్ దర్గాలో అయ్యప్పస్వామి పడిపూజా కార్యక్రమం ఘనంగా



జరిగింది. ఇల్లెందు మండలంలోని సత్యనారాయణ పురంలోగల హాజరత్ నాగుల్ మీరా దర్గాలో ఎంతో వైభవోపేతంగా జరిగిన అయ్యప్పస్వామి పడిపూజలో



అయప్పస్వాములతో పాటు దర్గా మాలిక్‌లు, భక్తులు పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. దర్గాలో అయప్పస్వామి పడి పూజను ఎంతో వైభవోపేతంగా నిర్వహించిన దర్గా నిర్వాహకులు మాలిక్‌లు



అయ్యప్పస్వాములతో కలిసి అయ్యప్పస్వామి పాటలు పాడుతూ తన్మయత్వాన్ని పొందారు. దర్గాలో అయ్యప్పస్వామి పడిపూజను నిర్వహించడం పట్ల అయ్యప్పభక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. గణేశన్ గురుస్వామి ఆధ్వర్యంలో



నిర్వహించిన పడిపూజా కార్యక్రమం ఎంతో ఆధ్మాత్మిక శోభను సంతరించుకుంది. ఈ అయ్యప్ప పడిపూజా కార్యక్రమంలో దర్గా మాలిక్ లక్ష్మినారాయణ సైతం పాటలు పాడి అయ్యప్ప భక్తుల్లో భక్తిపారవశ్యాన్ని నింపారు.

## న్యాయం కోసం పాదయాత్రగా... ప్రజాభవన్‌కు శంకర్

కామేపల్లి,డిసెంబర్ 01, ప్రభాతవార్త :



అవినీతి, అక్రమాలపై ప్రశ్నించినందుకు కక్షగట్టి తన ఉద్యోగం నుంచి తొటగింపును నిరసిస్తూ న్యాయం కోసం హైదరాబాదులోనిన ప్రజా భవన్‌కు కామేపల్లికి చెందిన కేశగాని శంకర్ పాదయాత్రగా శనివారం బయలుదేరాడు. భద్రాద్రి జిల్లాలో 104 విభాగంలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. 104 డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో పిఎఫ్, ఈసిఐ నగదుకు సంబంధించి జరిగిన రూ. 90 లక్షల అవకతవకల కుంభకోణాన్ని వెలుగులోకి తీసుకు రావడం కాంగ్రెస్ కార్యకర్త కావడంతో అధికారులు శాఖా పరమైన చర్యలు అంటూ ఎటువంటి నోటీసులు విచారణ లేకుండ ఏకపక్షంగా ఉద్యోగం నుంచి తొలగించడంతో న్యాయం కోసం ముఖ్యమంత్రిని కలిసేందుకు పాదయాత్రగా బయలుదేరాడు.

## మానుకోట నుండి శబరిమలకు పాదయాత్ర

కురవి,డిసెంబర్9,ప్రభాతవార్త

కురవికి చెందిన నలుగురు స్వాములు వేమిశెట్టి సంతోష్, సంగెం నాగరాజు, కన్నె గురుమూర్తిస్వామి, బూర్గుల రాకేష్‌స్వామిలు ఈ నెల 4న కురవి వీరభద్రస్వామిని దర్శించుకొని పాదయాత్ర ప్రారంభించారు. 2024జనవరి 14వ తేదీన శబరిమలై స్వామి సన్నదికి చేరుకోవాలనే సంకల్పంతో పాదయాత్ర కొనసాగిస్తున్నామని వారు తెలిపారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యని కలిసిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, శ్రీ చరణ్ రెడ్డి



కామేపల్లి,డిసెంబర్ 09, ప్రభాతవార్త :

అసెంబ్లీ సమావేశాల అనంతరం ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్యను శనివారం వారి క్యాంప్ ఆఫీస్ లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ప్రతిష్టాత్మకంగా జరిగిని ఎన్నికల్లో ఘనవిజయం సాధించి ఎమ్మెల్యేగా కోరం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు.




## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : ఎన్డీ




ఇల్లందు,అర్బన్,డిసెంబర్8, ప్రభాతవార్త: తుఫాను మూలన తడసిన ధాన్యన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,నష్టపోయిన రైతులను అదుకోవాలని ఎన్డీ అధ్వర్యంలో రైతులు శనివారంపట్టణంలో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సంధర్భంగ ఎన్డీ రాష్ట్ర నాయకుడు ఆవూనూరి మధు మాట్లాడుతూ,ఆకాలంగ మిచాంగ్ తుఫాన్ రూపంలో తీవ్రంగ నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల కొత్త ప్రభుత్వం అదుకోవాలని ఎన్డీ,ఏఐకేఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని పోలారం,మర్రిగూడెం పంచాయతీల్లో పంటనష్టపోయిన ప్రాంతాలను వారు పరిశీలించారు.ఆరుగాలంపండించిన పంట చేతికి అంది వచ్చే సమయంలో మిచాంగ్ మింగివేసిందన్నారు. కుప్పలు కొట్టి కల్లాలో ఉన్న వరి,కొత దశలోఉన్న మిర్చి,తదితర పంటలు తీవ్రంగ నష్టంపోయ్యాయన్నారు.ఈ రైతాందన్ని ప్రభుత్వం అదుకోవాలన్నారు. పంటనష్టపోయిన రైతులకు వరికి రూ.30 వేలు,,మొక్కజోననకు రూ.20వేలు,,పత్తికి రూ.30,మిర్చికి ఎకరాకు రూ 50వేలు,కూరగాయల సాగురైతుకు రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తుపాకుల నాగేశ్వరరావు,గౌని నాగేశ్వరరావు,కాంతారావు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం



ఇల్లందు,అర్బన్,డిసెంబర్9, ప్రబాతవార్త: ఇల్లందు బస్‌డిపో మహిళలకు ఉచిత బస్ ప్రయాణ కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారిణి డాక్టర్ మాధురి శనివారం ప్రారంభించారు. ఎన్నిక సమయంలో ఆరు గ్యారంటీ పథకాల కార్యాక్రమంలో భాగంగమొదరటి రోజు మహిళలకు ఉచిత బస్ ప్రయాణ పథకాన్ని ప్రారంభించారన్నారు.ఈ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యాక్రమంలో ఇల్లందు బస్‌డిపో ఇంచార్జీ సంజీవ్‌రాణి,కొత్తగూడెం డిపో మేనేజన్ వెంకటేశ్వర్లు,ఇల్లందు స్టాండ్ ఇంచార్జీ నాగరాజు, నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హస్టల్ విద్యార్థినిలకు రక్షణ కరవు....

ఇల్లందు,అర్బన్,డిసెంబర్9, ప్రబాతవార్త: ఇల్లందు హస్టల్స్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలకు రక్షణ కరువైందని విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు ఆరోపించారు.ఈ మేరకు వారు శనివారం విడుదల చేసిన ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు.హస్టల్స్ వార్డెనుల పర్యవేక్షన సరిగా లేకపోవటం మూలన విద్యార్థులు ఎవరికిచేప్పకుండ ఇంటికి వెళ్లిపోతున్నరన్నారు.దీంతో వారి తల్లిదండ్రులతోపాటు,వార్డెనులు సైతం ఆందోళనకు గురికావాల్సి వస్తుందన్నార.ఇలాంటి సంఘటనలుజరగకుండా నిర్వహకలు కట్టుదిట్టమైన చర్యలు,ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో కాంపాటీ ఫృధ్వీ,హరిష్, పాంబ,అభిమన్యూలు ఉన్నారు.

## ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన జారె

అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:



అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యునిగా జారె ఆదినారాయణ శనివారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర శాసనసభలో ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసి సమక్షంలో జారె ఆదినారాయణ అనే నేను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యునిగా ప్రమాణం చేశారు. శాసనసభ నియమాలు అనుసరించి పనిచేస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని జారె పేర్కొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



అన్నపురెడ్డిపల్లి, డిసెంబరు 09, ప్రభాతవార్త

తెలంగాణా రాష్ట్ర ప్రదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శనివారంఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రేస్‌పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆద్వర్యంలోసర్పంచ్ బోడా పద్మ కేక్ కట్ చేశారు. అనంతరం కాంగ్రేస్ ఆరు గ్యారంటీలలోని మహాలక్ష్మి పథకాన్ని ( మహిళలకుఉచిత బస్ ప్రయాణం) ప్రధాన సెంటర్లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణా ప్రజలు కాంగ్రేస్ పార్టిని నమ్మి ఆదరించిన సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన రెండవ రోజునే,సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఆరు గ్యారంటీ పథకాలలో రెండు పథకాలైన చేయూత, మహాలక్ష్మి పథకాలను మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ప్రారంభించటం జరిగిందన్నారు. మండలంలో కాంగ్రేస్ పార్టీకిఅత్యధిక మెజారిటీ ఇచ్చి శాసన సభ్యునిగా జారే ఆదినారాయణను గెలిపించిన మండల ప్రజలకు ఈ సందర్భంగాకృతజ్ఞతలు తెలియజేశారు. నూతన ప్రభుత్వంలో మండలం అభివృద్ది దిశగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు పర్సా వెంకటేశ్వరరావు, భీముడు, దుబ్బాకుల రాము, జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎన్నికలకు ఏఐటియుసి సమాయత్తం



సత్తుపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:

తెలంగాణలో సింగరేణి వ్యాప్తంగా ఈనెల 27న నిర్వహించనున్న కార్మికుల ఎన్నికలకు గాను సత్తుపల్లిలోని సిపిఐ అనుబంధ ఏఐటియుసి సంఘం ఎన్నికలలో విజయ దుందుబి మ్రోగించేందుకు సింగరేణి ఏఐటియుసి నాయకులు సమాయత్తమయ్యారు. సత్తుపల్లిలో ఏఐటియుసీ నూతన కార్యాలయంలో ఆ సంఘం సత్తుపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు ధార భీమయ్య అధ్యక్షతన బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ మరియు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, మండల పార్టీ కార్యదర్శి తడికమళ్ల యోబుల ఆధ్వర్యంలో శనివారం ఈ ఎన్నిలకు సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. సత్తుపల్లిలోని జలగం వెంగళరావు మరియు కిష్టారం ఓపెన్ కాస్టు గనులలో దాదాపు 800 మంది సింగరేణి కార్మికులు పని చేస్తున్నారు. ఈనెలలో జరిగే ఎన్నికలలో గుర్తింపు సంఘంగా పేరు తెచ్చుకోవడానికి ఏఐటియుసి నాయకులు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకొని ఎన్నికలలో విజయం సాధించేందుకు గాను భవిష్యత్ కార్యచరణ పై చర్చించుకున్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ నాయకులు సూర్య ప్రకాష్, భరణి, బి. నర్సింహారావు, కిషోర్, నాగేశ్వరరావు, ఎం. వెంకటేశ్వర్లు, రవి కుమార్, సురేష్, మధు, అశోక్, మోతీలాల్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను కలిసిన మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో కలవడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు తుంటి కాలి శస్త్ర చికిత్స జరిగిన నేపధ్యంలో యశోద హాస్పిటల్‌కు వెళ్ళి కెటిఆర్‌ను కలుసుకొని కెసిఆర్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పలువురు ఉన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద 77వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ పుట్టిన రోజు జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మొగళ్ళపు చెన్నకేశవరావు, ఎంపిటిసిలు వేముల భారతి, సత్యవరపు తిరుమల, చిన్నంశెట్టి సత్యనారాయణ, జూపల్లి ప్రమోద్, సుదర్శన్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ హాస్టల్ హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

విద్యార్థులను పట్టించుకోని అశ్వారావుపేట ఎస్టీ హాస్టల్ హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రటరీ వరక అజిత్ పేర్కొన్నారు. శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పేద, గిరిజన విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడటం లేదని, విద్యార్థులకు ఆరోగ్యం బాగాలేక పోయినా పట్టించుకోవడం లేదని, అటెండన్స్ విషయంలో అనుమానాలు ఉన్నాయని అన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రారంభమైన ఉచిత ఆర్‌టిసి బస్ ప్రయాణం

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త



అశ్వారావుపేటలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్‌టిసి బస్‌లలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని శనివారం ప్రారంభమైంది. స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెన్నకేశవరావు మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఒకటి మహిళ ఆడపడుచులకు టిఎస్ఆర్‌టిసిలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. ఈ పథకం మహిళలకు ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అట్టం రమ్య, ఎంపిటిసిలు భారతి, తిరుమల, నాయకులు సత్యనారాయణ, ప్రమోద్, రమాదేవి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## చౌదరి అసోసియేషన్ వనసమారాధన



దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 9, ప్రభాతవార్త:

దమ్మపేట చౌదరి అసోసిసయేషన్ ఆధ్వర్యంలో శనివారం కార్తీక మాసం సందర్భంగా చౌదరి వన సమారాధన కార్యక్రమాన్ని

ఆ సంఘం అధ్యక్షులు పోతినేని శ్రీరామ వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాక అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆధ్యాత్మిక ,సామాజిక, భావాలను పెంపొందించేందుకు కార్తీక మాసం యొక్క విశిష్టతను పలువురు ప్రముఖులు వివరించారు. ఈ కార్యక్రమంలో గట్టి పాటి సత్యం, వజ్జా శ్రీనివాసరావు,పారుపల్లి భద్రం, సాయి కృష్ణ నర్సరీ కృష్ణయ్య, మోహన్, కిషోర్, మండల చౌదరి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పొంగులేటిని కలిసిన కాంగ్రెస్ నాయకులు





దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 9, ప్రభాతవార్త:

పామేరు నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలుపొంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన

పొంగులేటి శ్రీనివాసరెడ్డిని దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాధ పూర్వకంగా కలిసి పు ష్పగుచ్ఛంలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అశ్వారావుపేట నియోజకవర్గ అభ్యర్థి జారె అదినారాయణను కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు చిన్నశెట్టి చిట్టి బాబు, దమ్మపేట ఐదవ వార్డు సభ్యులు పగడాల రాంబాబు, గట్ల సర్వేశ్వరరావు, పగడాల కృష్ణ, పసుమర్తి పెదబాబు, గుర్రం మల్లయ్య తదితరులున్నారు.

## జారెకు ఆల్‌దిబెస్ట్ తెలిపిన యువ నాయకులు



దమ్మపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా శనివారం అసెంబ్లీ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేసిన జారె ఆదినారాయణకు యువ నాయకులు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. మండల పరిధిలోని అంకంపాలెం గ్రామానికి చెందిన యూత్ జారెన్న సైన్యం మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలతో మమేకమై వారి కష్టంలో, వారి సమస్యలతో, వారి సంతోషంలో నేనున్నానంటూ గత 10 సంవత్సరాలుగా జారె ప్రయాణం సాగిందని అన్నారు. కాగా నేడు ఆ ప్రజల ఆశీర్వాదంతో, మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలన్న మీ తపన నెరవేరుతూ ఎమ్మెల్యే కావడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా జారెకు తాము హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నామని ఆయన ఎమ్మెల్యే పదవికే వన్నె తెచ్చే నాయకునిగా, శ్రామికునిగా మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆ భగవంతున్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు పుట్టినరోజు కానుక



**కారేపల్లి,డిసెంబర్ 09, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి పుట్టిన రోజు కానుకగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అంజేశామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అన్నారు మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్ రాజీవ్ విగ్రహం ముందు శనివారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్ లను పంచిపెట్టారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు చంద్ర ప్రకాష్ ఇమ్మడి తిరుపతిరావు మల్లెల నాగుశ్వరరావులు మాట్లాడుతూ తెంగాణ సంక్షేమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజారంజక పాలనే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన 6 గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత గ్యారెంటీతో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం పది లక్షలకు పెంచి ఆరోగ్య తెలంగాణ వైపు మరో ముందడుగు వేశామన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా కార్పోరేట్ వైద్యం లభిస్తుందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ తోనే సాధ్యమైందని నేడు 10లక్షలకు పెంపుతో ఈ సహాయం మరింత మంది పేదల జీవితాలలో వెలుగు నింపుతుందన్నారు. ప్రమాణ స్వీకారం రోజే ప్రజా ప్రభుత్వముగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగానే ప్రగతి భవన్ కు జ్యోతీరావు పూలే భవన్‌గా నామకరణం చేసి ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను విని తక్షణ పరిష్కారానికి చొరవ చూపుతున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కేసుల పాలైన వారందరి జీవితాల్లో వెలుగు నింపే విధంగా ఉద్యమ కేసులన్నీ ఎత్తివేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉన్న ప్రేమను తెలియజేస్తుందన్నారు. సోనియా గాంధీ పుట్టిన రోజు నాడు గ్యారంటీలను అమలు చేస్తు దన్నారు... ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. హస్తం పార్టీ బలోపేతం కోసం ఆ భగవంతుడు ఆమెకు మరింత బలం చేకూర్చాలని నేతలు కోరుకున్నారు సోనియా గాంధీ జన్మదినం అంటే రాష్ట్ర ప్రజలకు పండుగ. ఉక్కు సంకల్పంతో 60 ఏళ్ల ఆకాంక్షను సోనియాగాంధీ సాకారం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసన నాయకులు పోల గాని శ్రీనివాస్ గమ్మిడి నరసింహారావు మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ గోపాల్ సంగు నాగయ్య మొగిలిచర్ల రాంబాబు, ఈ సాల వెంకటేశ్వర్లు, చెరుకూరి వెంకటేశ్వర్లు, సర్పంచ్ బానోత్ పద్మ మంగ్యా నాయక్, తొగర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**కామేపల్లి,డిసెంబర్ 9, (ప్రభాతవార్త) :** కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్డులో దివంగత మాజీ మంత్రి రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి విగ్రహం కూడలి వద్ద మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా శుభకాంక్షలు తెలిపారు. సోనియా త్యాగం, పోరాట పాటిమను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మాజీ ఎంపీపీ మాలోత్ సరిరామ్‌నాయక్, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, బొడ్డు సునిత, లక్ష్మీనారాయణ, సర్పంచులు లకావత్ సునీత, కోడెం సులోచన, భూక్యా విజయమోహన్, మహిళా అధ్యక్షురాలు దారావత్ అనురాధ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, షేక్ ఫతే మహమ్మద్, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, బానోత్ నర్సింహానాయక్, రాయల లక్ష్మయ్య, చెరుకుమల్ల బుచ్చయ్య, ఈట్ల శ్రీనివాస్, మాజీ సొసైటీ డైరెక్టర్ నల్లమోతు రామకృష్ణ, ప్రసాద్, కమటం వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, బ్రహ్మం, తోటకూరి శ్రీను, తుమ్మలపల్లి వీరయ్య , ఎరుకల రమేష్, చల్ల శ్రీరాములు, పుచ్చకాయల అప్పారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవ్‌సింగ్‌నాయక్, మాలోత్ బావ్‌సింగ్, మేకల లక్ష్మీనారాయణ, షక్ర్ మాదారు, సురేష్, నల్లమోతు వెంకటనర్సయ్య, సత్తి వీరబాబు, రాయల విజయ్, చామంతుల విశ్వనాథం, గాది పెల్లి సైదులు, గాది పెళ్ళు రవి, దాసరి శ్రీను, గుండ్ల రమేష్, హరిచంద్ర, బత్తుల ఉపేందర్, చల్ల నాగేశ్వరరావు, బందర్ బొందల శ్రీను, జి బుచ్చిరాములు, అజ్మీర శివనాయక్, ఏనూటి శ్రీనివాస్, భూక్యా లాలు, కొర్ర రాములు, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారానికి రఘుకుమార్ ఎంపిక

**కామేపల్లి, డిసెంబర్ 9, (ప్రభాతవార్త) :**



కామేపల్లి మండలం ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న జిందం రఘుకుమార్ వాస్తు జ్యోతిష్య రంగంలో ఉన్నత చదువులు చదివి విశిష్ట సేవలు అందించినందుకు గాను తెలుగు, వెలుగు సాహితి వేదిక సంస్థ మహానంది జాతీయ గౌరవ పురస్కారంతో సత్కరించారు. ఈ నెల 10వ తేదీన విజయవాడలోని బాలోత్సవ్ భవనంలో ఈ సాన్మన కార్యక్రమం జరుగుతున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ బ్రహ్మశ్రీ పాలోజు రాజ్‌కుమార్ ఆచార్యులు శనివారం తెలిపారు. వాస్తు జ్యోతిష్య రంగంలో ఉన్నత విద్యలు చదివి ఎంతో మందికి సేవలు అందించి సలహాలు, సూచనలు చేసి మంచి భవిష్యత్తుతో తీర్చిదిద్దినందుకు విశిష్ట సేవలు అందించినందుకు జిందం రఘుకుమార్ మహానంది జాతీయ గౌరవ పురస్కారంను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, జిల్లా తెలుగు, వెలుగు సాహితి వేదిక సంస్థ అధ్యక్షులు పంచల పోలయ్య అభినందనలు తెలిపారు.

## ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు రక్షణ

**కారేపల్లి,డిసెంబర్ 09, (ప్రభాతవార్త) :**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం పథకంతో రక్షణ సైతం లభిస్తుందని సింగరేణి సర్పంచ్ ఆదేర్ల స్రవంతి అన్నారు. శనివారం ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు రోజుల్లో రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలందరూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుతారని అన్నారు. హైదరాబాదు లాంటి సిటీలలో సైతం మెట్రో ఎక్స్‌ప్రెస్‌లలో ఉచిత ప్రయాణం కల్పించడంతో అసాంఘిక శక్తుల నుంచి రక్షణ లభించి సురక్షితంగా మహిళలు తమ గమ్యస్థానాలకు చేరుతారన్నారు. ఇలాంటి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహిళల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.




## అంగన్వాడీ కేంద్రానికి కుర్చీల వితరణ



**కారేపల్లి, డిసెంబర్ 09, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని కొత్త కమలాపురం అంగన్వాడి కేంద్రానికి వుయ్ కేర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు శనివారం ఫర్నిచర్ వితరణగా అంజేశారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల సౌకర్యార్థం పదివేల రూపాయల వ్యయంతో పది కుర్చీలు, ఒక టేబుల్ ను పాఠశాల ఉపాధ్యాయురాలకు అందజేశారు. ఎల్ అండ్ జి కన్సల్టెన్సీ సహకారంతో వుయ్ కేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు సంస్థ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం నుంచి వివిధ దేశాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారందరూ తమ గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యంతో గ్రామంలోని అనేక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే పాఠశాలకు ఫర్నిచర్ వితరణ చేశామన్నారు. రాబోయే కాలంలో సైతం ఎల్లప్పుడూ గ్రామానికి అండగా ఉంటూ సేవ చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చాగంటి సతీష్, వద్దే సంపత్, రేపాల సతీష్, వద్దే ఉదయ్, చాగంటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి వికలాంగుల సంఘం శుభాకాంక్షలు

**కారేపల్లి,డిసెంబర్ 09, (ప్రభాతవార్త) :**



తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనుముల రేవంత్ రెడ్డి డిప్యూటీ శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ లకు వైరా నియోజకవర్గ వికలాంగుల సామాజిక వర్గంతరుపున శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు కన్వీనర్ ఎర్రబెల్లి శ్రీను గుంపెల్లగూడెం ఉప సర్పంచ్ ఎర్రబెల్లి దుర్గలు షేక్ తెలిపారు శనివారం కారేపల్లి లో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెలకు రూ. 6 వెల పెన్షన్, వికలాంగుల చట్టం అమలు, ఉద్యోగ నియమకాల్లో రిజర్వేషన్ చట్టం, బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు దళిత బంధు తరహాలో వికలాంగుల బంధు కూడా అమలయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ముత్తయ్య ఎర్రబెల్లి సుధాకర్ ఎర్రబెల్లి అనిల్ అందే స్వామి సంతోష్ జగన్ పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**కారేపల్లి,డిసెంబర్ 09, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ లింగం బంజర గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ జన్మదిన వేడుకను ఘనంగా జరుపుకున్నారు. పార్టీ నాయకుడు సూరపు రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి నివాసంలో కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఉపముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క, మంత్రులుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,వైరా ఎమ్మెల్యేగా మాలోతు రాందాస్ నాయక్లు అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క ఖమ్మం జిల్లాలోనే ముగ్గురికి కేబినేట్ లో మంత్రి పదవులు దక్కడం జిల్లా ప్రజల అదృష్టం అన్నారు. దీంతో జిల్లా అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి రాంబాబు, దమ్మలపాటి రాంబాబు, పురం గోవర్ధన్, షేక్ సోందు, షేక్ హుస్సేన్, ఇమ్మడి గురు ప్రసాద్, బానోత్ కొండయ్య, సురపరెడ్డి మైపాల్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, మొగిలిచర్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకా తిరుమలకు కాలినడకన బయలుదేరిన కాంగ్రెస్ నేతలు

సత్తుపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మరియు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి, ఖమ్మం తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు గెలిస్తే ద్వారకా తిరుమల వెంకన్న సన్నిధికి కాలినడకన వచ్చి మొక్కులు చెల్లించుకుంటామని కాంగ్రెస్ నాయకులు వేడుకున్నారు. వారి కోరిక మేరకు రాష్ట్రంలో మరియు కాంగ్రెస్ పాలనకు సంపూర్ణ మెజార్టీతో ప్రజలు ఎన్నుకోవడంతో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి మరియు ఖమ్మం నుండి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు నుండి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు అత్యధిక మెజార్టీ ఓట్లతో విజయం సాధించడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి వర్గంలో వ్యవసాయశాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శనివారం సత్తుపల్లి నుండి కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, తమ్మిన రవి, చీకటి రామారావు, వినుకొండ కృష్ణ, పువ్వాళ్ల ఉమ, ఐ. శ్రీను, పర్వతనేని లక్ష్మణరావు తదితరులు 50 మంది కాలినడకన ఉదయం 5 గంటలకే బయలుదేరి ద్వారకా తిరుమలకు వెళ్లారు. సత్తుపల్లి నుండి బయలుదేరి నారాయణపురం, గురుబట్ల గూడెం, రాఘాపూరం, చింతలపూడి, ప్రగఢవరం, కామరకోట మీదుగా ద్వారకా తిరుమలకు శనివారం చేరుకున్నారు. ఈ సందర్భంగా తమ కోర్కెలు నెరవేర్చినందుకు వెంకన్న స్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వీరి పాదయాత్రను మదర్ థెరిస్సా విద్యా సంస్థల చైర్మన్ చలసాని సాంబశివరావు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేంధర్ జెండా ఊపి ప్రారంభించారు.






# మంత్రి తుమ్మల, ఎమ్మెల్యేలను కలిసిన ఐఎన్‌టియుసీ నేత నరుకుళ్ల

సత్తుపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి, కోపరేటివ్ మరియు టెక్స్‌టైల్స్ మంత్రిగా తుమ్మలనాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సోమవారం కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసీ జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు ఆయన సతీమణి రాజేశ్వరి, కిష్టారం ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజయ్ ఆయన సతీమణి భవానీ శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాధ పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి ఇరువురు దంపతులు పుష్పగుచ్ఛం అందించి సన్మానం చేశారు. భవిష్యత్‌లో నియోకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని మంత్రి తుమ్మలను వారు కోరారు. అలాగే వారు సత్తుపల్లి నియోజకవర్గ నూతన ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొంది అసెంబ్లీలో తొలిసారిగా అడుగు పెట్టి సోమవారం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన డా. మట్టా రాఘమయి దయానంద్‌ను కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసీ జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు దంపతులు, కిష్టారం ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజయ్ దంపతులు హైదరాబాదులో కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమెను శాలువాలతో సత్కరించారు. భవిష్యత్‌లో ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.





## ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు



పెనుబల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ పార్టీ నేత సోనియాగాంధి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం వియం. బంజర్ రింగ్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధి విగ్రహం వద్ద కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కోలాహలంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి రామారావు, బొర్రా కోటేశ్వరరావు, ఎంపిటిసి వంగా ఝాన్సీ, వైస్ సర్పంచ్ కుమారి, ఎస్‌కె. కరీముల్లా, తాళ్ళూరి రవి, మిట్టపల్లి కిరణ్, చిలుకుబత్తుల చెన్నారావు, గోదా చెన్నారావు, పంది వెంకటేశ్వర్లు, జిల్లెల నరసింహస్వామి, మల్లెల రాజ, మేకతొట్టి కాంతయ్య, బానోత్ కృష్ణ, వంగా నిరంజన్ గౌడ్, కాసు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం ప్రారంభం



పెనుబల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త: మండల పరిధిలోని వియం. బంజర్ బస్టాండ్‌లో శనివారం ఆర్‌టిసి అధికారులు, మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండు రోజుల్లోనే మహిళలకు ముందు వరుసలో స్థానమిస్తూ రెండు గ్యారెంటీలను ప్రారంభించారు. దీనిలో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని శనివారం మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రారంభించింది. కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధి జన్మదినం సందర్భంగా సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి ఆదేశాల మేరకు వియం. బంజర్ బస్టాండ్‌లో మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆర్‌టిసి అధికారులు మహిళా బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వియం. బంజర్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధి జన్మదిన వేడుకలు



తల్లాడ, డిసెంబర్ 09, ప్రభాతవార్త: సోనియాగాంధి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి కేక్ కట్ చేసి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్‌కు తినిపించారు. కార్యక్రమానికి ముందు స్థానిక ఆర్టిసి బస్టాండ్‌లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టిసి బస్టాండ్‌లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, మూకర ప్రసాద్, కేతేపల్లి భాస్కర్‌రావు, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, వేమిశెట్టి శంకర్, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, షేక్ పాషా, రావుల గోపిగౌడ్, వేమిశెట్టి జగదీష్, బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు రామలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణకు నివాళులర్పించిన బాణోత్ మదన్‌లాల్

తల్లాడ, డిసెంబర్ 09, ప్రభాతవార్త: వైరా జట్పీటిసి నంబూరి కనకదుర్గ భర్త గుజ్జు లక్ష్మీనారాయణ ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్‌లాల్ తల్లాడ వెళ్ళి గుజ్జు లక్ష్మీనారాయణ చిత్రపటానికి నివాళులర్పించి, జట్పీటిసి నంబూరి కనకదుర్గను మదన్‌లాల్ ఓదార్చారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నివాళులర్పించిన వారిలో బాణాల వెంకటేశ్వరరావు, ముళ్ళపాటి సీతారాములు, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, ఎదునూరి శ్రీనివాసరావు, కామినేని శ్రీనివాసరావు, మేదరమెట్ల రాము, దొంతెబోయిన గోపి, అప్పం సురేష్, అయినాల కనకరత్నం, బత్తుల లింగారావు, సింగారపు నరేష్, తోటకూర వీరబాబు, కారుకొండ బోస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



కల్లూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త: తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధి జన్మదిన వేడుకలను కల్లూరు లో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిసి సెల్ అధ్యక్షులు గోను వెంకట కృష్ణ, మండల కాంగ్రెస్ నాయకులు ఎలమల నర్సిరెడ్డి, కీసర శ్రీనివాసరెడ్డి, వివిధ గ్రామాల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలమరెడ్డి వెంకట్రామిరెడ్డి, మత్తి శ్రీనివాసరావు, కల్లేపల్లి రమేష్, గుగులోతు సీతారాములు, రాయల వెంకటేశ్వరరావు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగు



సత్యంబాబు, ఎంపిటిసి నరసింహారావు, కెవిఆర్ (చెన్నూరు), సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ, తురాబలి, నాగిరెడ్డి, భాగం ప్రభాకర్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శివ నాయక్, రాచబోయిన శ్రీను, జోనెబోయిన వెంకటేశ్వరరావు, తాళ్ళూరి వెంకటేశ్వరరావు, వైకుంఠ శ్రీను, కత్తి కృష్ణారెడ్డి, ఆలకొండ నరసింహారావు, నాగబత్తిని నరేష్, దామాల దయాకర్, యాసా శ్రీకాంత్, ఎనుముల రాము, పి. నగేష్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా డా. రాఘమయి ప్రమాణ స్వీకారం



సత్తుపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత తొలిసారిగా రాష్ట్రంలో కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వ తొలి అసెంబ్లీ సమావేశాలు తొలిసారిగా శనివారం జరిగింది. సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలిగా నూతనంగా భారీ మెజార్టీతో గెలుపొందిన డా. మట్టా రాఘమయి శనివారం సత్తుపల్లి నుండి ప్రప్రథమంగా మహిళా ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టింది. అసెంబ్లీలో ప్రొటెమ్ స్పీకర్ అక్బర్ ఉద్దీనన ఓవైసిచే డా. రాఘమయి దయానంద్‌చే ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయించారు. సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడి 74 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా ఇక్కడ నుండి మహిళా ఎమ్మెల్యేగా అడుగు పెట్టిన ఘనత ఎమ్మెల్యేగా డా. రాఘమయికే దక్కింది. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియుసి నరకుళ్ల అప్పారావు, మాజీ ఆత్మ చైర్మన్ నున్నా రామకృష్ణ, కిష్టారం ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజయ్, రేజర్ల కాంగ్రెస్ నాయకులు భీమి రెడ్డి సుబ్బారెడ్డితో పాటు నియోజకవర్గంలోని ప్రముఖ నాయకులు హాజరైనారు.

# మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలోనే పాలేరు సమగ్ర అభివృద్ధి

కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ

**తిరుమలాయపాలెం ప్రభాతవార్త :**
కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించి సుమారు 9 సంవత్సరాలు కావస్తున్న తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఎంతో మంది విద్యార్థుల బలిదానాల ఆత్మలు గోశిస్తున్న తెలంగాణ రాష్ట్రంలో అరాచక కుటుంబ పాలన సాగింది సోనియా గాంధీ ఆశీస్సులతో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 సీట్లకు 9 సీట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గెలుచుకోవటం ఎంతో అనందదాయకమని పాలేరు డివిజన్ నాయకులు చావా శివరామకృష్ణ అన్నారు. శనివారం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సందర్భంగా



తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పాలేరు శాసనసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు చావా శివరామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సుభిక్షంగా ఉంటుందని ఆయన మంత్రి వర్గంలో ఉన్న మంత్రులంతా ఎంతో అనుభవం ఉన్న నాయకులేనని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగు వేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తాటికోండ కిరణ్, కర్నాటి శ్రీను, సైఫుద్దీన్, గుగ్గిళ్ళ అంబేద్కర్, పాలేరు నియోజకవర్గ యువజన నాయకులు దూదదిమెట్ల వెంకటేట్, పోట్ల ప్రవీణ్, పోట్ల కిరణ్, జాల కిరణ్, ఎస్కే ఫయాజ్, యన్నం సుధాకర్ రెడ్డి, చామకూరి శ్రీనివాస్, చామకూరి రమేష్, ఎస్ కే జాను బాబు, సంద్ర వెంకన్న, కొలిచటం వెంకటేశ్వర్లు, గుగులోతు వీరన్న పాల్గొన్నారు.




## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:**
ఇల్లెందు పట్టణంలోని జేకే కాలనీలో కాంగ్రెస్ మహిళా నాయకురాలు గోచికొండ శ్రీదేవి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం సోనియాగాంధీ జన్మదినంను పురస్కరించుకుని టిపిసిసి మెంబర్ జానీ తదితర నాయకులు కలసి పుట్టినరోజు కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడంతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరినట్లేనన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను మహిళలకు బస్‌ఫ్రీ, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10లక్షలకు పెంపు హామీలను సోనియా గాంధీ పుట్టినరోజున ప్రారంభించడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నదే సోనియాగాంధీ అభిమతమని అందుకు అనుగునంగానే సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి చిత్రపటానికిపాలాభిషేకం

**నేలకొండపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదవీ భాధ్యతలను చేపట్టిన వెంటనే దివ్యాంగురాలైన రజనీకి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడం పట్ల టిడిజేఏసి అధ్యక్షుడు పివి చలమయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు కుంచం ఉప్పలయ్య హర్షం వ్యక్తం చేస్తూ శనివారం ు సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటంకు పాలాభిషేకం చేసారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిజేఏసి గౌరవ సలహాదారుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, సంఘం సభ్యులు బాకి రామకృష్ణ, చిర్రా భిక్షం, నాగేశ్వరరావు, ఆకం లక్ష్మీ, పేరాల స్వామి, శంకర్, పచ్చిపాల వెంకటేశ్వర్లు, బాలయ్య, సుజాత, నాగలక్ష్మీ, పుల్లయ్య, రమణాచారి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకంతో మహిళల్లో ఆనందం



**కల్లూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త**
కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న మహిళలు మహాలక్ష్మి పథకం ఆమలు మొదటి రోజున మహాలక్ష్మి కార్డుతో బస్సుల్లో ఉచిత ప్రయాణం కొనసాగించారు. ఈ సందర్భంగా సోనియా గాంధి చిత్రపటానికి పాలాభిషేకంతో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి మహిళలంతా ఋణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**పెనుబల్లి రూరల్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వియం బంజర్ రింగ్ సెంటర్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, మిట్టపల్లి కిరణ్‌బాబు, బొర్రా కొటేశ్వరరావు, పంది వెంకటేశ్వరరావు, అలుగోజు చిన్నస్వామి, గూడూరు మాధవరరెడ్డి, వంగా దామోదర్, ఎంపిటిసి వంగా ఝాన్సీ, వంగా వెంకటేశ్వరరావు, దొంతు మాధవరావు, గోద చెన్నారావు, చిలుకబత్తుల చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పొంగులేటి జిల్లాకు రాక

**ఖమ్మం రూరల్, డిసెంబర్ 09, ప్రభాతవార్త**



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి హోదాలో తొలిసారి ఉమ్మడి జిల్లా పర్యటనకు వస్తున్నారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి రానున్నారు. జిల్లా సరిహద్దు కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు ఈ ముగ్గురితో పాటు ఉభయ జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా వెంట ఉండనున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లో వీరి పర్యటన కొనసాగుతుంది. ఈ పర్యటనను విజయవంతం చేయాలని పొంగులేటి క్యాంపు కార్యాయలం ఇన్‌ఛార్జి తుంబూరుదయాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను అభిమానులను కోరారు.

## ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

**నేలకొండపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**



కాంగ్రేస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదినోత్సవంను పురస్కరించుకుని శనివారం కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిఎస్సార్ సెంటర్ నందు సోనియాగాంధీ చిత్రపటంకు కాంగ్రేస్ నాయకులు పాలాషేకం చేసారు. బర్త్‌డేకేక్‌ను కట్ చేసి అందరికి పంచారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ జిందాబాద్, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ వారు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, రామచంద్రాపురం పిఏసిఎస్ అధ్యక్షుడు గూడవల్లి రామబ్రహ్మం, కొత్తకొత్తూరు గ్రామ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, మండల కాంగ్రేస్ నాయకురాలు చెరువు స్వర్ణ, నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, సూరేపల్లి రవి, గెల్లా జగన్‌మోహన్‌రావు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, చిలకల సీతారావమ్మ, జంగం లక్ష్మీనారాయణ, ఉన్నం వెంకటేశ్వర్లు, షేక్.సుబాన్‌మియా, యడవల్లి నాగరాజు, కడియాల నరేష్, వీరబాబు, గుండు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరం కనకయ్య అనే నేను..
## పొంగులేటి, తుమ్మలకు శుభాకాంక్షల వెల్లువ

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**





ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రమాణ స్వీకార మహోత్సవం అనంతరం ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్



దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, పలువురు కాంగ్రెస్ శ్రేణులు మంత్రులుగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, భట్టి విక్రమార్క ప్రమాణ స్వీకారం, ఎమ్మెల్యేగా కోరం కనకయ్య అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారికి ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు ఛైర్మెన్ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులను స్వయంగా కలిసి శుభాకాంక్షలను తెలియజేశారు. మంత్రులను కలిసిన వారిలో ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# మహిళా సాధికారతకు తొలి అడుగు

### ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మీ పథకం ప్రారంభం

### ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం



**ఖమ్మం,డిసెంబర్ 9, ప్రభాతవార్త ః**

మహిళా సాధికారతకు తొలి అడుగుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మీ పథకం ప్రవేశపెట్టినట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శనివారం పేర్కొన్నారు. కలెక్టర్ స్థానిక నూతన బస్ స్టేషన్‌లో టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యానికి సంబంధించి మహాలక్ష్మీ పథకాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహిళలు ఇంటికి పరిమితం కాకుండా బయటకు వచ్చి, సామాజికంగా, ఆర్థికంగా క్రియాశీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రయాణానికి మెజార్టీ ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నట్లు , మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆర్థిక బారం తగ్గిస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రస్తుతమున్న లెక్కలు ప్రతిరోజు 40 నుండి 50వేల మంది మహిళలు ప్రయాణం చేస్తున్నట్లు మహాలక్ష్మీ పతకంతో ఈ సంఖ్య పెరుగుతుందన్నారు. చిన్న పాప నుండి పెద్దవాళ్ళ దాకా వయస్సుతో సంబందం లేకుండా మహిళలందరికీ, ట్రాన్స్‌జెండర్లకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. రాష్ట్ర పరిధిలో ఉచితంగా ప్రయాణించవచ్చని ఆయన తెలిపారు. ఈ పథకం పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు వర్తిస్తుందని, జిల్లాలో ఈ రకమైన సర్వీసులకు 371బస్సులు ఉన్నాయని ఆయన తెలిపారు. బస్సుల చార్జీలతో దూరం వెళ్ళి చదవలేక అమ్మాయిలు చదువు మానివేసేవారని ఆయన అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ఎదగాలని ఆయన తెలిపారు. అనంతరం మహాలక్ష్మీ ఉచిత ప్రయాణ టికెట్‌కు కలెక్టర్



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సిహెచ్ వెంకన్న,జిల్లా రవాణాధికారి టి కిషన్‌రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అదికారిణి విద్యాచందన, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.











## ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా ఎమ్మెల్యేలు

**కొత్తగూడెం, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు శనివారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందరూ అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అందరూ బాధ్యతలు స్వీకరించారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# రాజీవ్‌ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ.10 లక్షలకు పెంచడం హర్షణీయం



### - ప్రారంభించిన కలెక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 9 – ప్రభాతవార్త:**

రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ.10 లక్షలకు పెంచడం వల్ల పేదలందరికీ ఉచితంగా కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శనివారం రామవరంలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ.10 లక్షలకు పెంపు పథకాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. శనివారం నుంచి అమలులోకి వస్తుందని చెప్పారు. ఈ పథకం అమలు వల్ల నిరుపేద వర్గాల ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. మన జిల్లాలో 9 ప్రభుత్వ, 4 ప్రైవేట్ ఆస్పత్రుల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి జిల్లాలో 2,93,806 మంది అర్హులు ఉన్నారని, రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం వల్ల లబ్దిదారులకు ఆరోగ్య పరంగా చాలా ఉపయోగకరం అవుతుందని అన్నారు., జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో డయాలసిస్ సేవలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, డీఎంహెచ్‌వో శిరీష, సర్వజన ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ కుమారస్వామి, ఆర్టీసీ డీవీఎం భవాని ప్రసాద్, డీఎం వీవీరావు, కౌన్సిలర్లు జమలయ్య, రూపా పాల్గొన్నారు.

## మహిళ ఉద్యోగులు లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన పెంచుకోవాలి

### -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 9 ః**



మహిళ ఉద్యోగులు లైంగిక వేదింపుల నిరోధక చట్టంపై అవగాహన పెంచుకోవాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయంలో నిర్వహించిన సెక్సువల్ హరాస్మెంట్ ఆఫ్ ఉమెన్ ఎట్ వర్క్‌ప్లేస్ ఆక్టు 2013, పని ప్రదేశాల్లో లైంగిక వేదింపుల నివారణ 2023 అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేదింపుల నివారణకు గాను 2013 సంవత్సరంలో ఉద్యోగ మహిళలపై లైంగిక నిరోధక చట్టాన్ని మన దేశ చట్ట సభల్లో ఆమోదించి అమలులోకి తేవడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థల్లో చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఒక ఇంటర్నల్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థలో పని చేసే మహిళ ఉద్యోగులు లైంగిక వేదింపుల నివారణ చట్టాన్ని పూర్తి స్థాయిలో అవగాహన తెచ్చుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో లైంగిక వేదింపులకు గురైనట్లయితే సంబంధిత ఇంటర్నల్ కమిటీ సభ్యులకు ఫిర్యాదు చేయవచ్చునని, ఈ కమిటీ అన్ని వేళలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, ఇంటర్నల్ కమిటీ సభ్యులు డీవైసీఎంవో మేరీ కుమారి, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సంధ్య రాణి, డిప్యూటీ సూపరింటెండెంట్ శైలజా తదితరులు పాల్గొన్నారు.



## రామయ్య సేవలో ఏలూరు సబ్ కలెక్టర్ సూర్యతేజ ఐఏఎస్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏటూరు జిల్లా సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ ఐఏఎస్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టు ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో



వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు వితరణ గావించారు.